

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర

మంగళవారం
17-10-2023
పేజీలు 18

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# మీకు ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉన్నాం

**●ఐటీ కంపెనీలన్నీ వస్తే విశాఖ స్వరూపమే సూపర్ ●ఏపీలో టయర్ వన్ సిటీ ఇదొక్కటే**

**నేను డిసెంబర్‌లోపు ఇక్కడికి వచ్చేస్తున్నా ●ఆ ఏర్పాట్లలో అధికారులంతా సిద్దపడుతున్నారు**

**ఇన్ఫోసిస్ ప్రారంభోత్సవంలో సీఎం వైఎస్ జగన్**

**విశాఖపట్టణం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్ :** ఐటీ కంపెనీలన్నీ రావడానికి సిద్దపడుతున్నాయని అవన్నీ వస్తే విశాఖ స్వరూపమే త్వరితగతిన మారిపోనుందని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రుషికొండ ఐటీ హిల్స్‌లో సోమవారం ఇన్ఫోసిస్ అభివృద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫోసిస్ ప్రారంభోత్సవంలో భాగం అయినందుకు చాలా ఆనందంగాఉందన్నారు. (మిగతా 2వ పేజీలో)







## ఫార్మా పరిశ్రమలను ప్రారంభించిన సీఎం జగన్





**అనకాపల్లి ,అక్టోబర్ 16, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఏర్పాటుయినా రెండు ఫార్మా పరిశ్రమలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. పరవాడ మండలంలో గలజవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో యుజియో స్టైరైల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ప్రారంభించిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి తదుపరి అచ్యుతా పురం సెజ్ లో గల లారస్ ల్యాబ్స్ యూనిట్ 2 ఫార్మలేషన్ బ్లాక్ ను (మిగతా 2వ పేజీలో)

## బాబు కోసం పాదయాత్రకు విశేష స్పందన

**-టీడీపీ చరిత్రలో ఇదొక మైలురైలు.-పాదయాత్రకు అడుగడుగునా జన నీరాజనాలు.-**
**చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలలో తీవ్ర వేదన.**
**-టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్**



**శ్రీకాకుళం,అక్టోబర్16, మేజం న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ అరసవల్లి టు సింహాచలం వరకు చేపట్టిన మహాపాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. నగరంలో విశాఖ ఎ కాలనీలో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు విడుదల కోరుతూ చేపట్టిన ఈ పాదయాత్ర టీడీపీ చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. 120 (మిగతా 2వ పేజీలో)

## దశరా అన్నారు..ఇప్పుడు క్రిస్మస్ అంటున్నారు..!

**సంక్రాంతికి రమ్మను...ఎప్పుడొచ్చినా మూడు మాసాలే**
**సీఎం విశాఖ రాకపై మాజీ మంత్రి గంటా వ్యంగ్యాస్త్రం**



విశాఖపట్నం, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ :సీఎం జగన్‌కు పార్టీకి నూకలు చెల్లిపోయాయని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎప్పటి నుండో ముఖ్యమంత్రి పర్యటన గురించి ఊరిస్తున్నారని ఆయన గాలిలోనే వచ్చి గాల్లోనే వెళ్లారు అని ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తే వివిధ రాజకీయ పార్టీల వారికి, ప్రజాసంఘాల వారికి సమయం కేటాయిస్తారు (మిగతా 2వ పేజీలో)

## జిల్లాలో నైపుణ్య కళాశాల ప్రారంభం

**ఈనెల 20న మెగా జాబ్ మేళా.-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్...**



పార్వతీపురం,అక్టోబర్16,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నైపుణ్య కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఆ మేరకు సోమవారం తన కార్యాలయ ఆవరణలో జిల్లా స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతంపేట నందు నైపుణ్య కళాశాల ఏర్పాటుకు నిర్ణయించినట్లు అలాగే ప్రతి ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా పార్వతీపురం కురుపాం నియోజకవర్గ కేంద్రాల్లో గల పాలిటెక్నిక్ కళాశాలలో సాలూరు నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలలో స్కిల్ సెంటర్ లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 25 వేల మంది లక్ష్యంగా వివిధ కేటగిరీలలో తర్ఫీది ఇచ్చేందుకు (మిగతా 2వ పేజీలో)

## ప్రజల ఆరోగ్యం పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ

**-డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి**



**విజయనగరం బ్యూరో అక్టోబర్16, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాబా మెట్టలోని 6వ నెంబర్ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు (మిగతా 2వ పేజీలో)

## అప్పన్న సన్నిధిలో రాత్రి పూట నిత్యాన్నదానం

**-పున: ప్రారంభించిన ఈ ఓ. శ్రీనివాసమూర్తి మూర్తి**

విశాఖపట్నం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్ : సింహాచలం శీ వరాహ లక్ష్మీ నర్సింహ స్వామి వారి అన్నదానంలో ఇకపై ప్రతీ రాత్రి కూడా అన్నప్రసాదం వితరణ జరుగుతుంది. గతంలో అన్న ప్రసాదం ప్రతిరోజు రాత్రి 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగేది. అయితే కోవిడ్ 2019 తరువాత రాత్రి అన్న ప్రసాదం వితరణను అధికారులు నిలుపు చేశారు. అయితే ఆలయ ఈ ఓ శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు తిరిగి రాత్రి అన్నదానం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాట్లాడుతూ ధర్మకర్తల కోరిన విధంగానే రాత్రి భోజనాలు ఏర్పాటు చేయడం ప్రారంభించామన్నారు. భక్తుల సౌకర్యార్థము సోమవారం నుంచి ప్రతిరోజు 200 మంది భక్తులకు రాత్రి అన్న ప్రసాదం యధావిధిగా జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా అప్పన్న పాలెం చెందిన జనని (మిగతా 2వ పేజీలో)

## ఫార్మా పరిశ్రమలను ప్రారంభించిన సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. అనంతరం 850 కోట్ల రూపాయలతో నిర్మించే 2లారస్ ల్యాబ్స్ యూనిట్లకు సీఎం జగన్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అచ్చుతాపురంలో లారస్ ల్యాబ్స్ 2వ యూనిట్ ను 460 కోట్ల రూపాయలతో ప్రారంభించానని ఇందులో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని అన్నారు .అలాగే నూతనంగా లారస్ ల్యాబ్స్2 యూనిట్లు నిర్మాణం చేయడం ద్వారా ద్వారా మరో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనిఅన్నారు.ఈ ఈకార్యక్రమంలో లాం౯స్ ల్యాబ్స్ సి ఇ ఓ డాక్టర్ చావా సత్యనారాయణ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా సౌమ్య, వైసిపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వై వి సుబ్బారెడ్డి,ఎంపీ సత్యవతి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు. జిల్లా కలెక్టర్ రవి సుభాష్, జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ,జాయింట్ కలెక్టర్ జాహ్నవి ,పరిశ్రమల శాఖ అధికారులు, ఏపిఐసి అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## బాబు కోసం పాదయాత్రకు విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి)

కిలోమీటర్ల మేర తమ నాయకుడి కోసం శంకర్ సాగించిన పాదయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టమని టీడీపీ నాయకులు కొనియాడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ఆరోగ్యం కోసం, ఆయనపై పెట్టిన అక్రమ కేసుల నుంచి నిర్దోషిగా బయటకు రావాలని ఆ దేవున్ని కోరుతూ సాగించిన ఈ పాదయాత్రలో చంద్రబాబుపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని చూశామన్నారు. దారిపొడవునా ప్రజలు, గ్రామస్తులు స్వచ్ఛందంగా వచ్చి బాబు కోసం ఆరా తీయడం తమ ఆవేదన తెలియజేయడం చూస్తుంటే వారే ఈ విధంగా స్పందిస్తుంటే తమ అధినాయకుని కోసం తామెంత స్పందించాలోనన్న ఆలోచన తనను బలంగా తాకిందన్నారు. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబునాయుడు అవసరం ఉందని, ఆయనతో రాష్ట్రాభివద్ధి సాధ్యమవుతుందనే వ్యాఖ్యలు ప్రజల నుంచి విన్పించిందన్నారు. పాదయాత్ర ప్రారంభమైన నుంచి అడుగడుగున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల నుంచి విశేష ఆదరణ లభించిందని చెప్పారు. పాదయాత్రకు జన నీరాజనాలు పట్టారని, ఈ ఆదరణ ఎప్పటికీ మరిచిపోలేదన్నారు. తమకు దారిలో అల్పాహారం, భోజనాలు, మజ్జిగ అందించి పాదయాత్రకు సహాయ పడిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు. అలాగే టీడీపీ లపు నియోజకవర్గాల టీడీపీ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు తమతో పాటు పాదయాత్రలో పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఆ దేవుని దయతో, ప్రజల ఆశీస్సులతో చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది మరలా ముఖ్యమంత్రి కావడం తథ్యమని తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ లు కోరాడ రాజబాబు, కర్రోతు బంగారురాజులు, మాజీ జిల్లా టీడీపీ అధ్యక్షులు చౌదరి బాబ్జి, సీనియర్ నాయకులు కలిసెట్టి అప్పల నాయుడు, ఏచెర్ల సర్పంచ్ మెండ రాజారావు, సర్పంచ్ పిన్నిటి బానోజీ నాయుడు, పైడి బిమవరం సర్పంచ్ శ్రీనివాసు, పతివాడ పాలెం ఎంపిటిసి, పూసపాటి రేగ సర్పంచ్, వార్డ్ మెంబెర్స్, పాదయాత్రలో పాల్గొని తమకు అందించిన సహాయసహకారాలు మరువలేనివని పేర్కొన్నారు. తమను ఆదరించిన, అభిమానించిన ప్రతీ టీడీపీ నాయకునికి, కార్యకర్తలకు, గ్రామస్తులకు పేరుపేరున కతజ్ఞతలు తెలుపుకుంటున్నామని గొండు శంకర్ భావోద్వేగానికి గురయ్యారు. పాదయాత్ర బందం కూడా ఎక్కడా నిరుత్సాహ పడకుండా చంద్రబాబు విడుదలే లక్ష్యంగా పాదయాత్ర సాగించడం అభినందించదగ్గ విషయం తెలిపారు.

## జిల్లాలో నైపుణ్య కళాశాల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు పోతున్నామని ఇప్పటివరకు 9000 పైబడి యువత తమ పేర్లను నమోదు చేసుకున్నారని మిగిలిన వారు కూడా ఆసక్తి మేరకు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

**ఈనెల 20న జాబ్ మేళా...**

ఈనెల 20న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు అర్హులైన ఆసక్తిగల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని తమ భవితకు సాఫల్యం చేకూర్చుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి విష్ణు చరణ్, డిఆర్డిఏ పిడి పెద్దింటి కిరణ్ కుమార్, జిల్లా నైపుణ్య అధికారి సాయికుమార్, డిడి సోషల్ వెల్ఫేర్ గయాజుద్దీన్, డిడి బీసీ వెల్ఫేర్ ఎస్ కృష్ణ, పరిశ్రమల శాఖ అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం నగరానికి విశేషమైన సామర్థ్యం ఉందని, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తరహాలో విశాఖపట్నం కూడా ఐటీ హబ్‌గా మారబోతోందన్నారు. ఆ స్థాయిలో ఈ నగరానికి అవసరమైన సహాకారం అందిస్తున్నామని, రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తరహా మెట్రో నగరం ఆంధ్రప్రదేశ్‌లో మరోటి లేదన్నారు. ఐటీ, ఐటీ సేవలకు సంబంధించిన పరిశ్రమలు గతంలో విశాఖపట్నంలో ఏర్పాటు కాలేదని, వాస్తవానికి ఆ కంపెనీల ఏర్పాటుకు కావాల్సిన అన్ని అర్హతలు, సామర్థ్యం విశాఖలో ఉన్నప్పటికీ... ఈ కంపెనీలన్నీ అప్పటి రాజధాని హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు అయ్యాయన్నారు. ఏపీలో విశాఖపట్నం మాత్రమే అతిపెద్ద నగరమని, టయర్ వన్ సిటీగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, సామర్థ్యం ఈ నగరానికి ఉన్నాయన్నారు. విశాఖలో ఇప్పటికే అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలు ఏర్పాటు అయ్యాయని పేర్కొన్నారు. 14 ఇంజనీరింగ్ కాలేజీలు, 8 యూనివర్సీలు, 4 మెడికల్ కాలేజీలు, 12 డిగ్రీ కాలేజీలతో విశాఖపట్నం ఎడ్యుకేషన్ హబ్‌గా తయారయిందని, ఇక్కడ నుంచి ఏటా దాదాపు 12వేల నుంచి 15 వేల మంది ఇంజనీర్లు తమ డిగ్రీ పూర్తిచేసుకుని వస్తున్నారన్నారు. వీటితో పాటు ఐఐఎం, నేషనల్ లా యూనివర్సిటీ వంటి అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలు కూడా విశాఖపట్నంలో ఉన్నాయనీ ఇదీ విశాఖపట్నం సామర్థ్యం అని పేర్కొన్నారు. ఇక్కడే ఐఓసీ, దాదాపు 20వేల నేవల్ అధికారుల కుటుంబాలతో కూడిన ఈస్టర్న్ నేవల్ కమాండ్ వంటి పబ్లిక్ సెక్టార్ సంస్థలు కూడా ఉన్నాయన్నారు. తీరప్రాంత ఆధారిత మౌళిక సదుపాయాలు, విశాఖపట్నం, గంగవరంలలో రెండు బలమైన పోర్టులతో పాటు శ్రీకాకుళంలో కూడా మూడో పోర్టు రానుందని చెప్పారు. మరో రెండేళ్లలోనే ఇక్కడ అత్యంత సుందరమైన అంతర్జాతీయ పౌర విమానాశ్రయం భోగాపురం కేంద్రంగా అందుబాటులోకి రాబోతుందనన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. నేను కూడా త్వరలోనే విశాఖకు షిఫ్ట్ అవుతాను. మా అధికారులు కార్యాలయాలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లలో ఉన్నారు. ముఖ్యమంత్రితో పాటు సీఎంఓ కార్యాలయ అధికారులు, ఇతర సిబ్బంది అంతా ఇక్కడికే వస్తారు. డిసెంబరులోపు విశాఖకు మారుతాం. నేను కూడా విశాఖలోనే నివాసం ఉంటాను. టయర్ వన్ నగరంగా ఎదగడానికి ఈ రకమైన తోడ్పాడు విశాఖనగరానికి అవసరం. ఆ రకమైన తోడ్పాటును ఇన్ఫోసిస్ అందించగలదని నేను బలంగా నమ్ముతున్నాను. 3.28 లక్షల మంది ఉద్యోగులు, 18.5 బిలియన్ డాలర్ల రెవెన్యూ సామర్థ్యంతో ఉన్న ఇన్ఫోసిస్‌తో పాటు, టీసీఎస్, విప్రో వంటి సంస్థలు ఏ నగరం యొక్క ఐటీ స్వరూపాన్ని, ముఖచిత్రాన్ని అయినా పూర్తిగా మార్చివేస్తాయి. ఇప్పుడు ఇన్ఫోసిస్ వస్తుంది. రానున్న రోజుల్లో మిగిలిన ఐటీ కంపెనీలు కూడా ఆ జాబితాలో చేరనున్నాయి. విశాఖలో ఆదానీ డేటాసెంటర్ కూడా రాబోతుంది. ఇంటర్నెట్ కేబుల్ మనకు ఎక్స్‌క్లూసివ్‌గా సింగ్‌పూర్ నుంచి వస్తుంది. రాబోయే రెండేళ్లలో డేటా సెంటర్ రానుంది. క్లౌడింగ్‌తో పాటు ఐటీ రంగంలో చాలా మార్పులు రానున్నాయి. ఇవన్నీ సాకారం కానున్నాయి. నిలంజన్, నీలాద్రిప్రసాద్, సురేష్, రఘు వంటి ఐటీ నిపుణులతో మాట్లాడిన తర్వాత వీళ్లంతా కచ్చితంగా ఒకరోజు విశాఖ ఐటీలో అద్భుతాలు సృష్టిస్తారని బలంగా నమ్ముతున్నాను. నాకు ఆ నమ్మకం ఉంది. ఇవాళ 1000 మందితో ఇక్కడ ప్రారంభం అయిన ఇన్ఫోసిస్... రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాను. నేను కచ్చితంగా చెప్పగలను విశాఖ కలలను సాకారం చేసే లక్ష్యంగా నిలుస్తుంది. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, ఇన్ఫోసిస్‌తో కలిసి విశాఖ ఐటీ రంగంలో బహుముఖ ప్రగతిని సాధిస్తుంది. అంటూ మీకు మరొక్కసారి హామీ ఇస్తున్నా ఏ అవసరం ఉన్నా... మేం కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉంటాం. దీన్ని దృష్టిలో పెట్టుకొండి. మీకు ఏ అవసరం వచ్చినా మీకు అండగా నిలబడతాం అని సీఎం ప్రసంగం ముగించారు.ఇన్ఫోసిస్ ప్రతినిధులు నిలంజన్ రాయ్ (చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్), నీలాద్రిప్రసాద్ మిశ్రా (వైస్ ప్రెసిడెంట్), ఇతర ఇన్ఫోసిస్ ప్రతినిధులకు, నా మంత్రివర్గ సహచరులకు, ఇతర అతిధులకు అభినందలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైద్యారోగ్య శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరివెంటక కుమారి, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తి.తి.దే. మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్ఫోసిస్ కంపెనీ సీఎఫ్‌వో నిలంజన్ రాయ్, ప్రెసిడెంట్ నీలాద్రి ప్రసాద్ శర్మ, ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ ఇతర ప్రముఖులు, కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## దశరా అన్నారు..ఇప్పుడు క్రిస్మస్ అంటున్నారు..!

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఆ తరహా పద్ధతులకు తిలోదకాలిచ్చారన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం కూడా అందించామని, కానీ ఆ లేఖ బుట్టదాఖలు అయిందన్నారు. వైసీపీ ముచ్చట మరో మూడు నెలలేనని, కనీసం ఇప్పటికైనా సీఎం వాస్తవాలు మాట్లాడాలన్నారు. దసరాకు కాదు క్రిస్మస్‌కి విశాఖలో మకాం అంటున్నారని అది కాస్త సంక్రాంతికి వెళ్లడం ఖాయమన్నారు. అనుభవమున్న రాజకీయ నాయకులు వైసీపీలో ఎందరో ఉన్నారని వారిని చూస్తే జాలేస్తుందన్నారు. సీఎం చెప్పిన గొప్పలు గత ప్రభుత్వాల హయాంలో వచ్చినవేనని, వాటిని జగన్ రెడ్డి తెచ్చినట్టు గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కొత్త వాటి మాట పక్కన పెడితే ఉన్నవాటినే కాపాడుకోలేని పరిస్థితిలో జగన్ సర్కార్ ఉందని ఎద్దేవా చేశారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో సామంతరాజుని నియమించి ప్రతిపక్షాలపై కక్ష సాధిస్తూ ముందుకు వెళ్తున్న జగన్ రెడ్డి పార్టీకి నూకలు చెల్లిపోయాయన్నారు. భీమిలి చుట్టుప్రక్కల ప్రాంతంలో విజయసాయి రెడ్డి ఇంచార్జ్ గా ఉన్న సమయంలో సుమారు 2లక్షల గజాలు కాజేశారని, ఉత్తరాంధ్రపై సవితి తల్లి ప్రేమ చూపిస్తూ ఈ ప్రాంతాన్ని ద్వేషిస్తున్నారన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఇవ్వాళ జగన్ ఇంకో కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. పరవాడలో రెండు రిజర్వాయర్ లలో కుంభకోణానికి పాల్పడ్డారని ఒక రిజర్వాయర్‌ను దొడ్డి దారిలో విజయసాయి రెడ్డి బంధువు కు అప్పగించారు ఆరోపించారు. ఈ సీఎం జిల్లా కు వచ్చి ఒక్క ఎమ్మెల్యేకు అపాయింట్ మెంట్ ఇవ్వలేదని గతంలో ప్రధాని మంత్రులు సైతం విశాఖ వస్తే ప్రతి పక్షాలకు సమయం ఇచ్చి సమస్యలు వినేవారని గుర్తు చేసుకున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్ద పెద్ద కంపెనీలను బెదిరించి డబ్బులు వసూలు చేసుకోవడానికి వచ్చారని, మతి భ్రమించిన ముఖ్య మంత్రి పుస్తకం పట్టుకుని దసరా మాములుకు వచ్చారని ఆరోపించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ విశాఖ ను ఒక వ్యాపార కేంద్రం గా ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు అపోయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్నారు సమావేశంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, శాసనసభ మాజీ సభ్యులు గండి బాబ్జి, వివిధ నియోజక వర్గాల ఇన్చార్జిలు పి వి జి కుమార్, బత్తుల తాతయ్య బాబు, కోరాడ రాజబాబు, ప్రగడ నాగేశ్వరరావు , చిక్కాల విజయబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మి, పార్లమెంట్ కార్యదర్శి గణగళ్ళ సత్య పాల్గొన్నారు .

## ప్రజల ఆరోగ్యం పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పౌష్టికాహారం విలువలను వివరించే విధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చూపుతున్న శ్రద్ధ మరువరానిదని అన్నారు.నగరంలో ఇప్పటివరకు ఆరు శిబిరాలు జరిగాయని దీని ద్వారా సుమారు 4,000 మంది వైద్య సేవలను పొందారని అన్నారు. వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పా.రు అలాగే అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇతర దీర్ఘకాల రోగాలను గుర్తించి అవసరమైన మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేయనున్నట్లు చెప్పారు. స్థానిక కార్పొరేటర్ గాదం మురళి మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారని చెప్పారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందన్నారు. డివిజన్ ప్రజలు వైద్య పరీక్షల అవకాశాన్ని వినియోగించుకునేందుకు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల, ప్రజా సంక్షేమం పట్ల దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వైసీపీ నాయకులు కేఏపీ రాజు తదితరులు పాల్గొన్నారు

## అప్పన్న సన్నిధిలో రాత్రి పూట నిత్యాన్నదానం

(మొదటి పేజీ తరువాయి)

రియల్ ఎస్టేట్ అధినేతలు గోక జగదీష్, కానూరి జగదీష్, పళ్ళ సంతోష్, నోళ్ళ పైడిరాజు తదితరులు స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి సుమారు లక్ష రూపాయల విలువైన వంట సామాన్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పిల్ల కృష్ణమూర్తి పాత్రుడు ప్రత్యేక ఆహ్వానితుడు చందు యాదవ్, సిరిపరపు ఆశా కుమారి, సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణమూర్తి, పాలూరి నర్సింగరావు, ఏ ఈ హరి, పర్యవేక్షకులు సునీల్ , పి ఆర్ ఓ నాయుడు పాల్గొన్నారు

# విద్యుత్ ఛార్జీల పెంపుతో రాజన్న రాజ్యానికి తూట్లు పొడుస్తున్న జగన్

## వామపక్ష పార్టీల నేతలు ఖండన




విశాఖపట్నం,అక్టోబర్ 16మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పలురకాల సంస్కరణల అమలులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధమ స్థానంలో ఉన్నారని, ఒక్కసారి అవకాశం ఇవ్వండి రాజన్న రాజ్యంతో సస్యశ్యామలం చేస్తానని అబద్దాలు చెప్పి గద్దెనెక్కిన వైసీపీ ప్రభుత్వం నేడు ప్రజలపై పలురకాల భారాలు మోపుతూ రాజన్న రాజ్యానికి తూట్లు పొడుస్తూ పరిపాలన చేస్తున్నారని సీపీఐ, సిపిఎం నేతలు దుయ్యబట్టారు విద్యుత్ చార్జీల భారాలను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం గ్రీన్ పార్క్ హొటల్ ఎదురుగా గల విద్యుత్ సౌదా వద్ద ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, సీపీఎం జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బి గంగారాంలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకంపై పలురకాల విద్యుత్ సర్ చార్జీల బాదుడుకు వైసీపీ ప్రభుత్వం పూనుకుందని,ఇప్పటికే వేల కోట్ల రూపాయల భారం సమాన్యులపై మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో గల డిస్కమ్ లను సైతం నేడు ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. విశాఖ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి ఏమీ ఉద్ధరించడాని విశాఖకు వస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలపై విద్యుత్ భారాలు మోపరని అన్నారు. విద్యుత్ మీటర్ల ఏర్పాటు సమయంలో తెలిపిన విద్యుత్ వాడకం కంటే ఎక్కువ లోడ్ వినియోగదారులు వాడితే మరో 4వేలు అదనంగా దరావత్తు చెల్లించాలని రూల్ తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్ సి, ఎస్టీ సామాజిక వర్గాల వారికి 200 యూనిట్లు ఫ్రీ అన్నారు ఎక్కడ అమలు కావడం లేదు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అన్నారు ఎక్కడ అమలు కావడం లేదు ఏంటని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారు ఇదెక్కడి దౌర్భాగ్యం అని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు ఎ విమల, ఆర్ కె ఎస్ వి కుమార్, ఎస్ కె రెహమాన్, వై రాజు, పి చంద్రశేఖర్, ఎం సుబ్బారావు, జి రాంబాబు, ఎం కృష్ణారావు, సి ఎన్ క్షేత్రపాల్, కుమారి, ఎం మన్మధరావు, బేగం తదితరులతో పాటు పలువురు సిపిఐ సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీపీ,జడ్పీవైస్ చైర్మన్‌లకు ఘనంగా సన్మానం



గరుగుబిల్లి అక్టోబర్ 16 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు రిటి. రామారావుతోపాటుఉమ్మడి జిల్లాలజిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల. బాపూజీనాయడులను మండలవైయస్సార్ క్రాంతి పదంసిబ్బందిసోమవారం ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగాఎంపీపీరామారావు,జడ్పీ వైస్ చైర్మన్ లకుమండలవైయస్సార్ క్రాంతిపదంఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, మండల మహిళాసమైక్యఅధ్యక్షురాలు మరియురాష్ట్ర స్త్రీనిధి మహిళా కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గంట. లక్ష్మి,సీసీలు చందాన. తిరుపతిరావు, బొంగు రామినాయుడు,వి. లక్ష్మణరావు, చింతాడ ప్రసాద్ కింజంగి. కృష్ణ లుశాలువాలు కప్పి ఘనంగాసన్మానించారు. ఈసందర్భంగాసన్మాన గ్రహీతలురామారావు,బాపూజీనాయుడులుమాట్లాడుతూమండలవైయస్సార్ క్రాంతిపదంకార్యాలయముకు పక్కాభవనంనిర్మించేందుకు చర్యలుచేపడు తున్నామన్నారు. ఉపాధిహామీపథకంనిధులు తో ఈభవననిర్మాణమును చేపట్టనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిశెట్టి. ఇందుమతి, వైఎస్ఆర్ క్రాంతి పదం సిబ్బంది కొప్పరరమేష్,ఉడమల. శాంతికుమారివివోఏలువావిలపల్లి. స్వాతి,ఇజ్జురోతు. గౌరి,గొట్టాపు. జ్యోతి,విజయలక్ష్మి,బొబ్బిలి. జ్యోతి,తదితరులుపాల్గొన్నారు

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



అచ్యుతాపురం, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం దిబ్బ పాలెం సచివాలయం పరిధిలోని పరిధిలోను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమనీకి యలమంచిలి శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ప్రారంభించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ శ్రీకారం చుట్టారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మరియు మందులు అందించడంతో పాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారు కావున ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం దిబ్బ పాలెం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమనీకి యలమంచిలి శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ప్రారంభించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ శ్రీకారం చుట్టారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మరియు మందులు అందించడంతో పాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారు కావున ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. అలేఖ్య,రజిని అచ్చుతాపురం పి హెచ్ సి, లండా అప్పలకోండ, యలమంచిలి ,మండల ప్రజా ప్రతినిధిలు నాయకులు మండల ఎమ్ పి పి కోన సంధ్యా బుజ్జి, దేశంశెట్టి శంకర్రావు, , నర్మల కుమార్, వడిశల శ్రీనువాసరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు,సర్పంచ్ శాంతి కుమారి,,రాజాన విజయ్ , లాయర్ రామకృష్ణ,లాలం శ్రీను, అడగర్ల దేముడు, గాడి గణేష్,సర్పంచ్ లు పిన్నమరాజు వాసు రాజు, ,లాలం శ్రీను ,కుంద్రుపు విమల నాయుడు,లాలం శ్రీను,పి. శేశగిరి, బలిరెడ్డి శ్రీను,, అధికారులు ఎమ్ పి డి ఓ విజయలక్ష్మి, కృష్ణ, డాక్టర్ కళ్యాణి,బి. అలేక్యా,సెక్రటరీ లు, అంగన్వాడీ కార్యకర్తలు, పోషణ శకి లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష గిరిజనులకు వరం.



డుంబ్రిగుడ అక్టోబర్ 16, మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం గిరిజనులకు ఓ వరం లాంటిదని స్థానిక మండల ఎంపీపీ, జెడ్ పి టి సి బి ఈశ్వరి, సిహెచ్ జానకమ్మ చెప్పారు. మండలంలోని కురిడి పంచాయతీ కేంద్రంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ గతంలో మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు అందేవి కాదన్నారు అయితే ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతి గ్రామంలోని గడపగడపకు వైద్య సేవలు అందుతుందన్నారు. దీనివల్ల గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు. శిబిరంలో పాల్గొన్న వ్యాధి గ్రస్తులకు వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రత్యేక వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నజీబ్,ఎన్ విజయ్ కుమార్, కే కరుణ, పి రాంబాబు, ప్రేమ, వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**పకడ్బందీగాచట్టాన్నిఅమలు చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి**

**వైయస్సార్ క్రాంతిపదం ఆధ్వర్యంలోభారీర్యాలీ....**

**అధికారులకుదిశానిర్దేశంచేసిన ఎంపీపీరామారావు,జడ్పీ వైస్ చైర్మన్**



గరుగుబిల్లి అక్టోబర్ 16మేజర్ న్యూస్: గ్రామస్థాయినుంచి బాల్య వివాహ నిషేధ చట్టం-2006నుపటిష్టంగా అమలు చేసేందుకు ఆయా శాఖలఅధికారులుసమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాలజిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్లబాపూజీనాయుడులుఅధికారులకుదిశానిర్దేశంచేశారు. మండల కేంద్రంలోమండల వైయస్సార్ క్రాంతిపదం ఆధ్వర్యంలో బాల్యవివాహ రహితభారతదేశం కార్యక్రమంలోభాగంగా సోమవారంమండలకేంద్రంలో మండల వైయస్సార్ క్రాంతి పదం అధికారులు మహిళా సంఘాలసభ్యులునిర్వహించిన భారీర్యాలీలోఎంపీపీరామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులుపాల్గొన్నారు. ఈ సందర్భంగాతొలుతర్యాలీ నిర్వహించినఅనంతరం బస్టాండ్ఆవరణలో మానవహారంకార్య క్రమమును నిర్వహించి ప్రతిజ్ఞచేశారు. అనంతరంజరిగిన సమావేశంలోఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్‌బాపూజీ నాయడులు మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యానేరమనిపేర్కొన్నారు. ఈబాల్యవివాహచట్టమును ఎవరైనాఉల్లంఘిస్తేకఠినచర్యలుతప్పవన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిశెట్టి. ఇందుమతి,మండల పరిషత్ అభివృద్ధిఅధికారినిజి. పైడితల్లి,మండలఇన్చార్జి తహసీల్దార్ పెల్లూరి. సత్యలక్ష్మి కుమార్,మండల ద్యాశాఖ అధికారినగిరెడ్డి. నాగభూషణరావు,ఈ ఓ పి ఆర్ డి ఎల్. గోపాలరావు,పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ పి.ఏ. ప్రియాంక, ఎంపీడీవో కార్యాలయ ఏవోనాలి అర్జునరావు,మండలమహిళా సమాఖ్యఅధ్యక్షు రాలుగంట లక్ష్మి ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,సీసీలు చందాన. తిరుపతిరావు,వి లక్ష్మణరావు కింజ%శీ%గి. కృష్ణ, చింతాడ. ప్రసాద్,బొంగు. రామినాయుడు,కొప్పల రమేష్ తోపాటుఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాలమ్మ దేవస్థానంలో అమ్మవారి పాదాలు ప్రతిష్ట




వి మాడుగుల డుంబ్రిగుడ అక్టోబర్ 16, మేజర్ న్యూస్ మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామంలో సోమవారం శ్రీ దుర్గాల అమ్మవారి దేవసానంలో అమ్మవారి పాదాలను ప్రతిష్టించారు. గ్రామానికి చెందిన పాతాళ లక్ష్మీ రావు లావణ్య దంపతులు ఆర్థిక సహాయంతో భవాని మాల ధార భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అమ్మవారి పాదాలను ప్రతిష్టించడం జరిగిందని శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ తెలిపింది. అలాగే దసరా నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఆలయం వద్ద మంగళవారం భారీ అన్న సమారాధన, అమ్మవారికి 18 తారీకు బుధవారం నాడు కుంభ వాయనం వాయునం సమర్పించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

# దసరాసెలవులు సందర్భముగా పలు కార్యక్రమాలు



గరుగుబిల్లిఅక్టోబర్ 16మేజర్ న్యూస్: రాష్ట్రపౌరగ్రంథాలయ సంస్థ సంచాలకులుప్రసన్న కుమార్ ఆదేశాలమేరకు విద్యార్థులకుదసరాసెలవులు సందర్భముగాపలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనిశాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. ఈమేరకు సోమవారం పలుకార్యక్రమాలను నిర్వహించామన్నారు. అదేవిధంగా ఈనెల24వతేదీ వరకు విద్యార్థులకుపుస్తక పఠనం,స్టోరీటెల్లింగ్,తో పాటుఆటలపోటీలను నిర్వహించడంజరుగుతుందన్నారు. గ్రంథాలయంలోపోటీ పరీక్షలకుఉపయోగపడేపలు రకాలపుస్తకాలనుసిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పలుకార్యక్రమాలను విద్యార్థులుసద్వినియోగం చేసుకోవాలనిమధుసూదనరావుకోరారు.

# సర్రాయిలో చీరలు పంపిణీ.

డుంబ్రిగుడ అక్టోబర్ 16మేజర్ న్యూస్ మండలంలోని సర్రాయి గ్రామంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర ఏజెన్సీ మహిళా విభాగ అధ్యక్షురాలు కే కృష్ణకుమారి ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా గిరి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాలుగా వెనుకబడిన ఆదివాసి గిరిజనులకు పలు సేవా కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రెసిడెంట్ ఏం సంపత్ కుమార్, గిరి మహిళలు తదితరులు పాల్గొన్నారు

### రిటైర్మెంట్ కార్మికులకు బెనిఫిట్ అందించడం

# రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అధ్యాయనం

**-రిటైర్మెంట్ బెనిఫిట్ రావు అంటూ హేళన చేయడం బాధాకరం**

**-ఐక్యంగా ఉంటే మరిన్ని విజయాలు ఎంసీయూ సంఘం ద్వారానే సాధ్యం**

**-పరిశ్రమ సమీపంలో ప్రత్యేక ఆసు పత్రి ఏర్పాటుకు కృషి**

**-కార్మిక సన్మాన సభలో అప్పలరాజు వెల్లడి**

పూసపాటిరేగ:కార్మికులంతా ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదంటూ అందుకు నిదర్శనమే పదవి విరమణ పొందిన ఒప్పంద



కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఓ చారిత్రాత్మక విజయం అని మైలాన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎంసీయూ) అధ్యక్షులు నల్ల అప్పలరాజు అన్నారు. జై చౌడవరం సమీపంలో ఉన్న మైలాన్ పరిశ్రమలో పనిచేసే పదవి విరమణ పొందిన 11 ఒప్పంద కార్మికులకు ఎంసీయూ సంఘం ద్వారా చెక్కుల పంపిణీ కార్యక్రమం పరిశ్రమ సమీపంలో ఉన్న ప్రత్యేక మైదానంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంసీయూ కార్మిక సభలో ప్రత్యేక అతిథిగా హాజరైన ఆ సంఘం అధ్యక్షులు నల్ల అప్పలరాజు మాట్లాడుతూ కొన్ని సంఘాలు పేరుకే ఉన్నాయి తప్ప కార్మికుల పక్షాన పోరాడింది ఏమీ లేదని ఆ సంఘాల పై అప్పలరాజు ఘాటుగా విమర్శించారు. తాను ఎంసీఏ సంఘం ఏర్పాటు చేసిన కొన్ని నెలల్లోనే అనేక విజయాలను సాధించామని, తాజాగా ఒప్పంద కార్మికుల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వారి కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలని కార్మిక చట్టాల ద్వారా పోరాడుతుంటే కొన్ని సంఘాల వారు హేళన చేశారని, అయినప్పటికీ పట్టుదలతో పోరాడడంతో ఒప్పంద కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సాధించగలిగామని ఇది ఎంసీయూ కార్మిక సంఘం సాధించిన చారిత్రాత్మక విజయం అని కొనియాడారు. ఒప్పంద కార్మికులకు రాష్ట్రంలో ఎక్కడా కూడా ఏ పరిశ్రమ కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించలేదని కార్మిక చట్టాల్లో ఉన్న జీవోలను అనుసరించి ఎంసీయూ సాధించుకున్న గొప్ప విజయమని, ఇకనుంచి పదవి విరమణ పొందిన ప్రతి ఒప్పంద కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తున్నా ఉంటాయని ఈ సందర్భంగా కార్మిక సభలో అప్పలరాజు కార్మికుల ఆనందోత్స వాల మధ్య అన్నారు. కొన్ని సంఘాలు కార్మికుల పేర్లు చెప్పుకొని దోచుకొని పబ్బం గడిపేందుకే ఉన్నాయి తప్ప కార్మికుల పక్షాన ఎటువంటి పోరాటాలు చేసిన సందర్భాలు లేవన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రమాదాలు జరిగితే కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు సూపర్ స్పెషాలిటీ వంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసే విధం గా తను వంతు కృషి చేయనున్నట్లు కార్మికుల సభ ముఖంగా తెలిపారు. పరిశ్రమలో ప్రమాదం సంభవిస్తే విశాఖపట్నం, విజయనగరం వంటి జిల్లా కేంద్రాలకు తరలించడం వలన మార్గ మధ్యలోనే కార్మికుల ప్రాణాలు



కోల్పోయే పరిస్థితి ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికుల ఆరోగ్యరీత్యా, ప్రమాదంలో ఉన్న కార్మికులను కాపాడేందుకు ప్రత్యేక ఆస్పత్రి ఏర్పాటుకు తన వంతు కృషి చేయ నున్నట్లు తెలిపారు. ఎంసీయూ సంఘం చేసిన కృషి ఫలితంగా పదవి విరమణ పొందిన ఒప్పంద కార్మికులకు ప్రత్యేక పారితోషకాలు రావడంతో కార్మికులంతా కలిసి ఎంసియు అధ్యక్షుడు నల్ల అప్పలరాజును ఘనంగా సత్కరించారు. అంతకు ముందు పదవీ విరమణ పొందిన11 మంది ఒప్పంద కార్మికులను కూడా నల్ల అప్పలరాజు చెక్కులను అందజేసి దుస్సాల్వాల్తో సత్కరించారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు రామచంద్రరావు, రమేష్, నాగేశ్వర రావు, శ్రీను, రమణ, కార్మికులు పాల్గొన్నారు.

## శస్త్రచికిత్సలో ప్రధాన భూమిక అనస్థిషియాదే

**అనస్థీషియా నిపుణులు వైద్యుల రాజా రమేష్**

బొబ్బిలి,అక్టోబర్16(మేజర్న్యూస్):శస్త్ర చికిత్సల నిర్వహణలో నొప్పినితగ్గించటానికి,వ్యక్తియొక్క ఆందోళన తగ్గించ డానికి ప్రధాన భూమిక అనస్థీషియాదే నని బొబ్బిలి సామాజిక ఆరోగ్య కేంద్ర అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ కె రాజా రమేష్ అన్నారు. వరల్డ్ అనస్థీషియా డే సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం బొబ్బిలి రోటరీ క్లబ్ , హాస్పిటల్ మెడకల్ ఆఫీసర్ గేదెల శశిభూషణ రావు ఆధ్వర్యంలో అధ్యక్షులు జె సి రాజు, కార్యదర్శి శ్రీహరి, రీజినల్ చైర్ గెంబలి శ్రీనివాసరావులు బొబ్బిలి సిహెచ్ సిలో అనస్థీషియా గా సేవలందిస్తున్న వైద్యులు కె రాజా రమేష్ ను దుస్సాలువాతో సత్కరించు జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈసందర్భంగా రాజా రమేష్ మాట్లాడు తూ సాధారణ మత్తు(అనస్థీషియా)నుస్పృహను కోల్పోయేలా చేయటానికి శస్త్రచికిత్సలు నిర్వహించవలసిన అవసరం లో వ్యక్తి కదలకుండా చేయటానికి నిపుణులైన మత్తు వైద్యులచే మత్తు మందును ఇస్తారన్నారు. రోగియొక్క శారీరక, ఆరోగ్య, అలవాట్లను పరిగణనలోకి తీసుకొని సౌకర్యవంతంగా ఉండేలా మత్తు ను ఇస్తారని అన్నారు. రోటరీ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తో కలిసి అనస్థీషియా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. అనస్థీషియా డే 2023 ప్రధాన లక్ష్యం అనస్థీషియా-కాన్సర్ కేర్. కాన్సర్ చికిత్సలో అనస్థీషియా ప్రముఖమైన పాత్ర పోషిస్తున్నదని అన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్

**-విద్యుత్ చార్జీల పెంపుదలపై సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు:**

**-వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు పెంపుదలకు వ్యతిరేకంగా ధర్నా**

బొబ్బిలి: అక్టోబర్ 16(మేజర్ న్యూస్):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు విద్యుత్ షాక్ లు ఇస్తున్నాయని వామ పక్షాల నాయకులు తీవ్రంగా మండి పడ్డారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి ఎన్టీఆర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈధర్నాను ఉద్దేశించి సిపిఎం,సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పట్టణ కళాసి సంఘం నాయకులు మాట్లాడుతూ పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారు. విద్యుత్తు వాడకం పెరగటం కాదు ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీ పేరుతో మూడు పోట్లు పొడిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయి. అని అన్నారు. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయలు భారం మోపింది. స్లాబులు మార్చేశారు. ప్రజల కళ్ళు కప్పి గత పది ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6000 కోట్ల రూపాయలు భారం వేశారు. నాలుగేళ్లలో 25 వేల కోట్ల రూపాయలు ప్రజలు నెత్తిన మోపారు.రాజకీయ అవినీతిపరులు, కార్పొరేట్లు, పాలకులు కుమ్మక్కైపోయారు. రెండు మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్తును బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు నిబంధనలకు విరుద్ధంగా కొంటున్నారు. ఈ భారం ప్రజలపై మోపుతున్నారు. మోడీ, జగన్ కలసి సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. కార్పొరేట్ల దోపిడీ ఆపితే ప్రభుత్వాల అవినీతిని అరికడితే కరెంటు చార్జీలు పెంచకుండా తగ్గించవచ్చు ఎలా తగ్గించవచ్చో విద్యుత్ నియంత్రణ మండలిలో సిపిఎం ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు పలుసార్లు రాతపూర్వకంగా వివరించారు. అయినా ప్రభుత్వానికి పట్టలేదు. ఇక ప్రభుత్వంపై పోరు తప్పదు. ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. శంకర్రావు, సీపీఎం మండల కార్యదర్శి ఎస్ గోపాలం, సీపీఐ ఎంఎల్ నాయకులు ఎం.గోపాలం, సీపీఐ నాయకులు ఎం.శ్రీనివాస్, కోట అప్పన్న, పికెఎస్ నాయకులు పిల్లా లక్ష్మణరావు, పట్టణ కళాసి సంఘం నాయకులు భోగాది అప్పలస్వామి, ఎ. అప్పారావు వామపక్ష కార్యకర్తలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

**మున్సిపల్ చైర్మన్ మురళి వెల్లడి**



బొబ్బిలి,అక్టోబర్16(మేజర్న్యూస్):మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో నెలకొన్న పలు సమస్యల ను పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి పట్టణం 24వ వార్డ్ మల్లంపేట లో పర్యటించి సమస్యలను ప్రజలనుంచి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ మురళి మాట్లాడుతూ ఇప్పటికే గడపగడపకు కార్యక్రమంలో భాగంగా వచ్చిన నిధులతో సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మాణం పనులను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట 24వవార్డ్ కౌన్సిలర్ ఇంటి గోవింద,వైసిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలతో అనర్థాలు

**మండల పరిషత్ ఆవరణలో మానవహారాన్ని నిర్వహించిన అధికారులు**




పూసపాటిరేగ:బాల్యవివాహాలను అంతమొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో రాధిక అన్నారు. మండలంలోని ఉన్న అధికారి సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయం వద్ద మానవహారాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను ఈ సందర్భంగా ఎంపీడీవో రాధిక వివరించారు. బాలికలు చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని, అన్ని రంగాల్లోనూ 33 శాతం మహిళకు రిజర్వేషన్ల ద్వారా బాలికలకు ఉన్నత అవకాశాలు కలుగుతాయి అన్న ఆశాభావాన్ని ఎంపీడీవో వ్యక్తం చేశారు. బాల్యవివాహాలు జరిగితే చట్టరీత్యా నేరమని, ఆరోగ్యపరంగా కూడా అనేక సమస్యలు ఏర్పడతాయి అన్న అవగాహన బాలికలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, తాసిల్దార్ భాస్కరరావు, పలు శాఖల అధికారులతో పాటు పంచాయతీల కార్యదర్శిలు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా జగనన్నకు చెబుదాం




తెర్లాం,అక్టోబర్16(మేజర్న్యూస్)స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం సోమవారం విజయవంతంగా జరిగింది. ఈస్పందన కార్యక్రమంలో తెర్లాం పంచముఖేశ్వర ఎస్.సి.కాలనీకి చెందిన పొందూరు.నాగరాజు,బొమ్మాళి. సుధ అనే వ్యక్తులు తమ ఇంటి ప్రక్కన వున్న యాదవవులు గొర్రెలను, మేకలను రోడ్లపై పడుకోపెట్టి వుంచుతున్నారని, వాటియొక్క వ్యర్థాలు రోడ్ల మీద వదిలేస్తున్నారని వాటి వలన పిల్లలు నుండి పెద్దవారి వరకు అనారోగ్యం పాలవుతున్నారని వాటిని తొలగించమని వారిని అడగగా గొడవలు ఆడుతున్నారని, వ్యర్థాలు తొలగించి, గొర్రెలను,మేకలను వీధి వెలుపల కట్టుకోడానికి తగిన చర్యలను తీసుకోవాలని ఆయా లబ్ధిదారులు కోరారు. విని వెంటనే ఎంపీడీవో ఎస్ రామకృష్ణ స్పందించి ఈ విషయమై పంచాయతీ ఈ.ఓ.వారిని తక్షణమే పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధరావు హౌసింగ్ ఏఈ మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పిఆర్ఏఈ రాజశేఖర్ విద్యుత్ ఏఇ జ్యోగీ నాయుడు పలువురు మండల స్థాయి అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పందనకు ఐదు ఫిర్యాదులు



పార్వతీపురం,అక్టోబర్16(మేజర్‌న్యూస్)జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఏఎస్పీ ఓ దిలీప్ కిరణ్ సోమవారం నాడు పోలీస్ స్పందన కార్యక్రమాన్ని ఎస్పీ కార్యాలయ ఆవరణలో చేపట్టారు.స్పందన విభాగంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి 5 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను అధికారులు ఎదుట విన్నవించారు.వేధింపులు, కుటుంబ కలహాలు,సివిల్, క్రిమినల్ తదితర సమస్యలతో ఫిర్యాదుదారులు ఎస్పీ ఎదుట వెనక్కించుకోగా వాటన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత స్టేషన్లో పరిధిలోని పోలీసు అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో చట్టబద్ధంగా తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులు ఆలస్యం చేయకూడదని ఫిర్యాదుదారులు ఎన్నో ఆశలతో సంప్రదిస్తారని వారికి పూర్తిస్థాయిలో నమ్మకం కలిగేలా అధికారులు ముందుకు పోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ సిహెచ్ లక్ష్మణరావు, డి సి ఆర్ బి ఎస్సై వి పాపారావు తదిత సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పిల్లలకు శిక్షణ



పాలకొండ)మేజర్‌న్యూస్)శాఖా గ్రంథాలయంలో సెలవుల్లో పిల్లలకు డ్రాయింగ్,పెయింటింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు,పిల్లలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.తంపటా పల్లి డ్రాయింగ్ మాస్టర్ %+%.మురళి ,ఇంఛార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 7రోజులు వుంటుంది.

## బాల్య వివాహ రహిత రాష్ట్రమే లక్ష్యంగా...

### డిఆర్డిఏ పిడి పెద్దింటి కిరణ్ కుమార్



పార్వతీపురం,అక్టోబర్16(మేజర్‌న్యూస్) బాల్యవివాహాలు జరగని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందాలని , ఆదిశగా గ్రామ మండల సమైక్య సభ్యురాలు వారి వారి క్లస్టర్లలో ప్రజల్లో అవగాహన కల్పించి చేకూరనున్న సత్ఫలితాలను విపులీకరించి ఆలోచన విజయవంతం అయ్యేవిధంగా ముందుకు పోవాలని డిఆర్డిఏ పిడి పెద్దింటి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సర్ఫ్ సీఈవో జూమ్ మీటింగ్ ద్వారా బాల్య వివాహరహిత రాష్ట్రమే లక్ష్యంగా నినాదంతో సంబంధిత శాఖా పరంగా సమీక్షించారు. సమీక్ష అనంతరం జిల్లాలోని మహిళా సంఘ సభ్యులు సమైక్య గ్రూపులు తదితరాలతో పిడి బాల్యవివాహాలను అరికడతామన్న నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. ఏపీ డి వై సత్యం నాయుడు బండపల్లి గ్రామంలో మహిళా సమైక్య సభ్యులతో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి ప్రతిన చేపట్టారు. ఎఫ్ ఎం హెచ్ ఎం ఏ పి ఎం త్రినాధమ్మ తదితరులు కార్యక్రమం నిర్వహణ చేపట్టారు.

# న్యాయం గెలవాలి..బాబు నిర్దోషిగా బయటకు రావాలి

### టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర

పార్వతీపురం,అక్టోబర్16(మేజర్‌న్యూస్)న్యాయం గెలిచి ధర్మం నిలిచి చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు రావడం తధ్యమని పార్వతిపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. గత 33 రోజులుగా తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ నియోజకవర్గ పరిధిలో వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాన్ని పార్టీ కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం చిన్న బండపల్లి గ్రామంలో పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నిరసనగలాన్ని వినిపించారు. ఈ సందర్భంగా బోనాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ దురుద్దేశంతో ప్రతీకార చర్యలకు పాల్పడి అక్రమంగా చంద్రబాబుపై కేసులు ఇరికించి జైలు పాలు చేశారని ఎప్పటికైనా న్యాయం గెలిచి చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావడం ఖాయమని అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో



చర్యల్లో భాగంగా జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు తెర తీశారని ప్రజా వేదిక పోల్చడం నుండి నేటి వరకు రాష్ట్రంలో అరాచక పాలన అద్దం పడుతుందని సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి సైకో జగన్ రెడ్డి అక్రమ కేసులకు కోరుకుంటున్నారని రాబోయే భవిష్యత్తులో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిజం నిలకడగా రుజువు అయ్యి నిర్దోషిగా చంద్ర బాబు బయటకు వస్తారని అక్రమ కేసులతో తాత్కాలికంగా సీఎం జగన్ రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అందుకు తగిన మూల్యం ప్రజలే త్వరలో చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, పోలా సత్యనారాయణ. రామ్మూర్తి నాయుడు చంద్రమౌళి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం

పాలకొండ(మేజర్‌న్యూస్)ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఐక్య సి ఆధ్వర్యంలో కళాశాల ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపల్ బి.జయమణి అధ్యక్షతన నేడు ప్రపంచ ఆహార దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ మధ్యనే మరణించిన భారతదేశపు హరిత శాస్త్ర పితామహులు డాక్టర్ .ఎం.ఎస్ స్వామినాథన్‌కి ఘన నివాళులు సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఈ విశ్వంలో జీవించే ప్రతి జీవికి ఆహారం ఎంత అవసరమని అలానే ఆహారం సమస్యతో అనేక దేశాలు సతమతము అవుతున్నాయని అందుచేత ఆహారం వృధా చేయకుండా సరైన క్రమశిక్షణతో ఆహారాన్ని వినియోగించాలని వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ.క్యూ ఏ.సీఆర్డినేటర్ బి. రాజు గతంలో మనం ఆహారాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి నేడు మన దేశం నుండి ఇతర దేశాలకు ఎగుమతి చేసే పరిస్థితికి చేరుకున్నాము దానికి ముఖ్య కారణం భారతదేశ హరిత శాస్త్ర పితామహులు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కృషి అని తెలిపారు.బాటని వృక్ష శాస్త్ర అధ్యాపకులు శ్రీ. వి .జనార్ధన రావు మాట్లాడుతూ జనాభాకు అవసరమైన ఆహార పదార్థాలు ఉత్పాదనలో డాక్టర్. ఎం.ఎస్ స్వామినాథన్ కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు.ఇతర అధ్యాపకులు .కే. శ్రీనివాసరావు శ్రీమతి ఎం .శాంతి డా.సి. హెచ్ రాఘవేంద్ర నాయుడు, డా. సి. హెచ్. ఎం. ఎస్ కుమారి, శ్రీమతి. పి రాజ్యలక్ష్మి డా. ఆమంచి శ్రీనివాసరావు, పి రామారావు , ఏ. తిరుపతిరావు, పి ఉమా సౌమిత్ రాజు,ఉపేంద్ర, పి జమ్మయ్య, జె విశ్వేశ్వరరావు,ఇతరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఘనంగా జరిపారు.



# ఆందోళనలే తప్ప..పరిష్కారం దొరకడం లేదు..

### ఏనుగుల తరలింపు పై సిపిఎం నిరసన

పార్వతీపురం,అక్టోబర్16(మేజర్‌న్యూస్) గత ఆరేళ్లుగా వివిధ రూపాలలో ఇటు వామపక్ష పార్టీలు అటు ప్రజాసంఘాలు బాధిత గ్రామాల ప్రజలు వివిధ రూపాలలో ఆందోళనలు చేయడం తప్ప అధికారుల నుండి ప్రజా ప్రతినిధుల నుండి ఉత్తుత్తి హామీలు తప్ప పరిష్కార మార్గంలో కనిపించడం లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి సాంబమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 2007 సంవత్సరం నుండి అటవీ ఏనుగుల గుంపు అక్రమంగా చొరబడి దపతపాలుగా 11 మంది ప్రాణాలను ఆస్తి పంట నష్టాలకు గురి చేస్తున్నప్పటికీ వివిధ ప్రాంతాలలో గ్రామస్తులు తమ దయనందన జీవితాన్ని గడపడానికి భయాందోళన పరిస్థితుల్లో నలిగిపోతున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు అధికారులు సముచిత రీతిన స్పందించక నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణంలో బాధిత తితిరి గల్లికోట గ్రామస్తులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఏనుగుల తరలింపు పై



నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఎన్ని మార్లు విన్నవించుకున్నప్పటికీ అటవీశాఖ అధికారులు జిల్లాస్థాయి పెద్దలు శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం లేదని ప్రజల ప్రాణాలు బయం గుప్పిట్లో సాగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రజలను మభ్య పెట్టకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని వారంతా డిమాండ్ చేశారు. జరిగిన పంట నష్టానికి పరిహారం ఇవ్వాలని ప్రాణాలు పోయినా కుటుంబాలకు పూర్తిస్థాయిలో ఎక్స్గ్రేషియా బకాయిలు ఉంటే అందించాలని కోరారు. ఆ మేరకు ఆమెకు జిల్లా అటవీ శాఖ అధికారిని ప్రసూనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆందోళన సమయంలో పరిస్థితి అదుపులో ఉంచి పట్టణ ఎస్సై దినకర్ సిబ్బంది చొరవ చూపి అధికారులతో సంబంధం చేయడం మూలంగా ఆందోళన ప్రశాంతంగా ముగిసింది. డి ఎఫ్ ఓ మాట్లాడుతూ మార్చి నెలాఖరుకల్లా పంట నష్టపరిహారం బకాయిలు లేకుండా చెల్లించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎప్పటికప్పుడు పంట నష్ట వివరాలను నివేదిక తయారు చేస్తున్నట్లు అప్పటికీ ఏమైనా మిగిలితే తనకు సమాచారం అందిస్తే ఆ దిశగా చర్యలు చేపడతామని అన్నారు. అలాగే ఏనుగుల తరలింపునకు చర్యలు చేపడుతున్నట్లు త్వరలోనే శాశ్వత పరిష్కార మార్గం వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయ కులు పోరాడి ఈశ్వరరావు గొర్ల సన్యాసిరావు బంటు దాసు లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల నాయుడు

పాచిపెంట, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు అన్నారు.మండలంలోని రాయి గుడ్డి వలస సచివాలయం పరిధిలో స్థానిక సర్పంచ్ చింత సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాల్గొని మాట్లాడారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా ఓవైపు ఆదుకుంటూ, మరోవైపు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రిని , మరోసారి దీవించాలని ప్రజలందరినీ కోరారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్టాలు మరియు గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరం



నాయుడు, వైస్ ఎంపీపీ కొరిపల్లి రవీంద్ర, ఎంపీటీసీ దోనేరు సీతమ్మ, గుమ్మడిగూడ సర్పంచ్ బుచ్చిబాబు, వైసీపీ నాయకులు దోనేరు లచ్చయ్య, కునుకు సత్యనారాయణ, వైద్యాధి కారులు, ఐసిడిఎస్ సిడిపిఓ బి సత్యవతి, సూపర్వైజర్లు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం విశాఖ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా ఇంఛార్జి మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా. మల్లిఖార్జున, ఎంపీలు ఎం.వి.వి. సత్యనారాయణ, సత్యవతి, మాధవి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ, డి.సి. సి.బి. చైర్మన్ కోలా గురువులు










# రెడ్డిపల్లి రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయ్యే దెపుడు?

## రోడ్డు పనులతో ఆరునెలల నుండి నిలిచిన తాగునీరు.-రోడ్డుపనులను పట్టించుకోని అధికారులు,పాలకులు.-నత్తనడకగా రోడ్డు పనులు.

పద్మనాభం, అక్టోబర్ 16 మేజర్ న్యూస్: మండలంలో రెడ్డిపల్లి-పద్మనాభం రోడ్డు విస్తరణ పనులు ఎపుడు పూర్తి అవుతాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ రోడ్డు పనులను పూర్తి చేయరు,తాగునీరు ఇవ్వరని రెడ్డిపల్లి గ్రామ ప్రజలు అధికారులు ,పాలకులపై దుమ్మెత్తు పోస్తున్నారు. అయితే పద్మనాభం కన్నయ్య కోనేరు నుండి రెడ్డిపల్లి కాన్వెంట్ వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులకు 2021మార్చి నెలలో ఎన్.డి.బి.శాఖ నిధులు పది కోట్ల రూపాయల వ్యయంతో భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేసారు. అప్పట్లో నిధులు లేక సుమారు రెండు సంవత్సరాల పాటు రోడ్డు పనులు మొదలపెట్టలేదు. దీంతో మీడియా , ప్రతిపక్ష పార్టీలు విమర్శించడంతో అధికారులు ,పాలకులు స్పందించి సంవత్సరం నుండి ఈ రోడ్డు పనులు మొదలుపెట్టారు. నేటికి మూడు సంవత్సరాలైనా మూడు మీటరుల రోడ్డును కూడా నిర్మించలేకపోయారు. దీంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఈ రోడ్డు పనులలో దెబ్బతిన్న తాగునీటిపైపులైను వెయ్యమని మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గ్రామ ఉప సర్పంచ్ ఆదిబాబు అధికారులను చాలా సార్లు నిలదీసినా నేటివరకు స్పందన కానరావడం లేదు వర్షం కురిసిస్తే రోడ్డు బురదమయమవుతుంది. లేదంటే దూళిరేగుతుంది. దీంతో



ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. అయితే విజయనగరం నుండి సింహాచలం రాత్రి, పగలు ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఎన్నికలు దగ్గరపడినా రోడ్డుపనులు ఊపుందుకోలేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఈ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి , తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికిన పైల



పరవాడ ,అక్టోబర్ 16 ,మేజర్ న్యూస్:జవహర్లాల్ నెహ్రూ ఫార్మసీటీ లో నూతనంగా నిర్మించిన యూజియా స్టెరిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికిన రాష్ట్ర వైసీపీ సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు .



జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో యుజియో స్టైరైల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ప్రారంభించిన సీఎం శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసిపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వై వి సుబ్బారెడ్డి,ఎంపీ సత్యవతి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్,చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ , పరిశ్రమల శాఖ అధికారులు,పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు.
అనకాపల్లి,( పరవాడ) , మేజర్‌న్యూస్

### ఫార్మా కాలుష్యం, తాడి తరలింపు పై ఆందోళన లేకుండా

## సీఎం రాక నేపథ్యంలో ముందస్తు అరెస్టులు



పరవాడ, అక్టోబర్ 16, మేజర్ న్యూస్:జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా ఫార్మా కాలుష్యం తాడి తరలింపు మత్స్యకారులకు ఉపాధి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వంటి వాటిపై ఆందోళన జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పోలీసులు స్థానిక జనసేన సిఐటియు ,సిపిఎం , టీడీపి కి చెందిన కొందరు నేతలను అరెస్టు చేశారు .ముందస్తుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ ను తాడి గ్రామంలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ సైతం అమల చేయకపోవడం విచారకరం ప్రైవేటు పరిశ్రమ ప్రారంభించడానికి వచ్చి నిర్బంధ చర్యలకు పాల్పడడం దుర్మార్గం అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని ముఖ్యమంత్రి ఈ విధంగా అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయం అని ఫార్మా సిటీలో కనీస వేతనాలు జీవో సవరించాలని కార్మిక హక్కుల అమలు చేయాలని భద్రత ప్రమాణాలు డిమాండ్ చేశారుచెరువులు, కాలవలు, కాలుష్యాని కారణమైన రాంకీ యాజమాన్యంపై డిమాండ్ చేశారు .అరెస్టు చేస్తున్న సందర్భంగా తాడి గ్రామాన్ని తరలించాలని, కాలుష్యం అరికట్టాలని నినాదాలు చేశారు. అరికట్టాలని డిమాండ్ చేశారు .అరెస్ట్ అయిన నేతలు గనిశెట్టిసత్యనారాయణ, జనసేన నేతలు సుందరపు. శ్రీనివాస్, అర్జిల్లి అప్పలరాజు, తాడినేత, బంతి కోరు గోవిందు, టిడిపి నాయకులు చింతకాయల ముత్యాలరావు ముత్యాలమ్మ పాలెం అరెస్టయ్యారు.వీరిని సబ్బవరం పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## ట్రాఫిక్ నియమాల స్టిక్కర్లను ఆవిష్కరించిన తిప్పల వంశీరెడ్డి



గాజువాక, మేజర్ న్యూస్ ,వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ప్రతిఒక్కరూ ట్రాఫిక్ అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటించాలని 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు. ఈ నెల 21 వ తేదీన పోలీసుల అమరవీరాల దినోత్సవం పురస్కరించుకొని రోడ్డు ప్రమాదల నివారణ చర్య కార్యక్రమంలో భాగంగా పెదగంట్యాడ ట్రాఫిక్ ఎస్ ఐ పెద్దాడ రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలను తెలియజేసే స్టిక్కర్ లను 74వ వార్డుకార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి చేతులమీదుగా విడుదల చేశారు. వంశీరెడ్డి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యానికి చేరుకోవాలన్నారు. వాహనాల నడిపేటప్పుడు నిర్లక్షంగా నడపవద్దన్నారు. ప్రతి వాహనానికి నంబర్ బోర్డు కంపలసరి ఉండాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు ట్రాఫిక్ నియమాలను ఏఒక్కరూ అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంజగన్ ను మర్యాదపూర్వకంగాకలిసిన డాక్టర్ శిరీషారాణి



గరుగుబిల్లిఅక్టోబర్ 16మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర మెడికల్ కాలేజ్ 100 సంవత్సరాల సెలబ్రేషన్స్ కోసం సోమవారం విశాఖపట్నం వచ్చిన సందర్భంగా డాక్టర్ శిరీషారాణి మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్చమును అందజేశారు. విజయనగరం,పార్వతీపురంమన్యం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడుసతీమణి డాక్టర్ శిరీషారాణి.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజ్ వంద సంవత్సరాల సెలబ్రేషన్ కోసం వచ్చిన నేపథ్యంలోమర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని డాక్టర్ శిరీషారాణి తెలిపారు.

## స్వాగతం పలికిన మాజీ మంత్రి అవంతి

భీమునిపట్నం, అక్టోబర్ 16, మేజర్ న్యూస్ : విశాఖ జిల్లా లో పరిది లో గల ఐటి సెజ్ నందు నూతనంగా నిర్మించబోయే ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ తో పాటుగా పరవాడ ఫార్మాసిటీ లో యూ.జియు ఫార్మా సంస్థ మరియు అచ్యుతాపురం సెజ్ లో లారస్ ల్యాబ్ యూనిట్ పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

# ఉమా పార్లర్ అధినేతనుపరామర్శించిన ప్రసాద్ రెడ్డి

గాజువాక, అక్టోబర్ 16, మేజర్ న్యూస్:ఆరోగ్యం బాగోలేక ఇంట్లోనే ఉన్నా ఉమా పార్లర్ అధినేత ఉమాను సీనియర్ రాజకీయ నాయకుడు కొయ్య ప్రసాద్ రెడ్డి సోమవారం ఉమా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా ఉమా నాకు మంచి మిత్రుడు అని ఆరోగ్యం బాగాలేదని పరామర్శాంచేందుకు వచ్చానని కొయ్య ప్రసాద్ రెడ్డి అన్నారు. కాంగ్రేస్ పార్టీ హయాంలో ఉమా గాజువాకలో కీలకంగా వుండే వారని, నాయకులు గాజువాక వస్తే ఉమా ముఖ్యపాత్ర పోషించేవారన్నారు. ముఖ్యంగా అప్పటి కాంగ్రేసు నాయకులు గుడివాడ గురునాదరావు, సరిపల్లి రంగరాజులు సమయంలో ఉమా హడావిడి ఎక్కువగా వుండేదన్నారు. గురునాధరావు సాంకేతిక శాఖామంత్రిగా విశాఖ వచ్చారంటే చాలు ఉమా కార్ల ర్యాలీతో ఎయిర్ పోర్టుకు వెళ్ళేవారని అన్నారు. గాజువాకలో 90 దశకంలో గాజువాకలో ఉమాపార్లర్ ప్రజలకు సుపరిచితమని అన్నారు. అటువంటి ఉమా



ఆరోగ్యంగా వుండాలని దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఉమాను పరామర్శించిన వారిలో మురళి రెడ్డి, సూరిబాబు తదితరులు ఉన్నారు.

# షూటింగ్ బాల్ టీం కు శుభాకాంక్షలు



**ఆనందపురం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** పీలేరు లో ఈనెల 18,19 తేదీ లలో జరుగనున్న రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విశాఖ జిల్లా షూటింగ్ బాల్ బాలురు మరియు బాలికలు టీం లు ప్రతిభా వంతులైన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన టీం ల క్రీడాకారులు ఈరోజు పీలేరు లో జరగనున్న పోటీలకు ప్రయాణం వెళుతుండటం తో వారికి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యచరణ వర్గం శుభాకాంక్షలు తెలపడం జరిగింది. క్రీడాకారులు ను ఉద్దేశించి జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షులు ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లాడుతూ పీలేరు లో జరగనున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు విశాఖ జిల్లా నుంచి ఎంతో మంది క్రీడాకారులు ఉన్నప్పటి కీ మీకు ఉన్న నైపుణ్యం వలన మైదానంలో ఆడే అవకాశం కలిగింది కనుక మీ దృష్టి అంతా కేవలం ఆట పై కేంద్రీకరించి బాగా ఆడి విజయం తో తిరిగి అంతే కాకుండా రావాలని క్రీడాకారులు కి ప్రాముఖ్యం గా క్రీడా స్ఫూర్తి ఉండాలని దానిని మైదానంలో ఆచరణ రూపంలో చూపి మన అసోసియేషన్ కి మంచి పేరు తేవాలని సూచించారు కార్యక్రమంలో విశాఖ జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షులు ఇల్లాపు వెంకట్ జగన్, జిల్లా కార్యదర్శి ముద్దాడ కిశోర్ కుమార్,కో ఆర్డినేటర్ బానూజీ రావు,కోశాధికారి కాశీ విశ్వనాథ్,, బత్తుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**- ఎమ్మెల్యే కన్నబాబురాజు**



**మునగపాక, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత ప్రజల కోసం పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య సిబ్బందిని ఇంటికి పంపించి వైద్య సేవలు అందించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు చెర్లోపాలెం సచివాలయంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు వినోద్ కుమార్ విమలగిరితో పాటు ప్రత్యేక వైద్యులు ఉషాపరమెద ఎం ఏసు ప్రసాద్ స్థానిక వైద్య సిబ్బంది శ్రీనివాసరావు లక్ష్మణరావు మంగ తల్లి శరగడం అప్పలనాయుడు వైద్య సేవలు అందించారు చెర్లోపాలెం పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సచివాలయ పరిధిలో ఉన్న చెర్లోపాలెం, మడక పాలెం,రామగిరి ,నరేంద్రపురం గ్రామాలకు చెందిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీకున్నటువంటి ఆరోగ్య సమస్యలను నేరుగా మీ ముంగిటకే వచ్చి ప్రముఖ వైద్యుల చేత వైద్యం చేయించాలన్న తపనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఇటువంటి కార్యక్రమాలు మొదలుపెట్టారని ఇటువంటి కార్యక్రమాన్ని మీరు అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మ , ఎంపీపీ మళ్ల జయలక్ష్మి , జెడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ వైస్ ఎంపీపీ బోజలక్ష్మి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, గ్రామ సర్పంచులు అప్పికొండ సత్యవతి, జాజుల వెంకటరమణ, అయినంపూడి భాస్కరరాజు వైస్ సర్పంచ్ భోజ వెంకట శ్రీనివాసరావు ఎలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సమ్మి చిరంజీవి , పార్టీ నాయకులు జాజుల ప్రసాదు, అప్పికొండ రాము, అప్పికొండ ప్రసాదు, పల్లా రాజు, పక్కుర్తి బాబూరావు, దూళి చిలుకు నాయుడు, కేశవరావు, కళ్యాణం, అప్పలరాజు, కాండ్రేగుల రాజు, సన్ని బాబు ఎంపీడీవో, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆశాలు, సచివాలయ కన్వీనర్లు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# 13వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

**- తూర్పు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ**

**-స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**



**ఆరిలోవ, అక్టోబర్ 16, మేజర్ న్యూస్:** జీవీఎంసీ 13వవార్డు లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ప్రతి ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఎం వి వి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకొనుటకు ప్రతి ఒక్కరూ వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించే దిశగా అందరూ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, శిరీష సచివాలయ కన్వీనర్లు వెంకట్ రెడ్డి, గోవింద్, భాస్కర్ వాలంటీర్లు జీవీఎంసీ అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు



**పాయకరావుపేట, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో బాల్య వివాహాలు నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొని బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు గురించి గ్రామస్తులకు, ఆడపిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరిపించిన, ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు వయసు వచ్చేవరకు వివాహం చేయకూడదని తెలిపారు. భారతదేశంలో బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.

# గిజబ గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం

**టిడిపి ఇన్చార్జ్ జగదీశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమం**



**గరుగుబిల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామంలో జాతీయ తెలుగుదేశంపార్టీ పిలుపు మేరకు బాబుతో నేను కార్యక్రమం కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీఇంచార్జ్ తోయక. జగదీశ్వరి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబ అక్రమ అరెస్టు ఖండిస్తూ ప్రజలకు వివరించడం జరిగిందని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగదీశ్వరి పేర్కొన్నారు. రాబోయేరోజుల్లో వైయస్సార్ పార్టీని, సైకో ముఖ్యమంత్రికి నిసాగనంపే రోజుదగ్గరలో ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అక్కేన. మధుసూదనరావు, టిడిపి నాయకులు ఎం. పురుషోత్తము నాయుడు, అంబటితవిటి నాయుడు(రాంబాబు)స్థానిక ఎంపీటీసీసభ్యులు మరడాన. సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ ఎం.కృష్ణమునాయుడు, మండల రాంబాబు, మండల కురిమినాయుడుతదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో మొదటి కార్యక్రమం



**చింతపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో మొదటి కార్యక్రమం వ తేదిన, చింతపల్లి మండలం అంతర్ల గ్రామంలో విజ్ఞాన భారతి స్కూల్ దగ్గరలో ఉంటున్న నిరుపేదలకు, వృద్ధులకు, చిన్నారులకు, యువకులకు వాడుకలో లేని ఉపయోగించిన వస్త్రాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించి వస్త్రాలను అందించిన దాతలు లైన్ మ్యాన్ పూజారి లోవరాజు గారు వెంకటలక్ష్మి దంపతులు , దూనబోయిన లోవలక్ష్మి గోవింద్ దంపతులు , జెర్రిపోతుల రామలక్ష్మి రమణ దంపతుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, రానున్న రోజుల్లో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తే మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడూ చేయూత వారియర్స్ ట్రస్ట్ ముందుంటుందని ఈ సందర్భంగా చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈరెల్లి రాజేష్, ఇందుగ శేఖర్ , ఇమ్మంది మోదగిరి, కిముడు బిలాస్కర్, గుత్తుల లోవరాజు పాల్గొన్నారు.

# ఆరిలోవలో ఉచిత మెడికల్ క్యాంపు

**- రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 12 వ వార్డు, ఆరిలోవ గీతాభవన్ వద్ద, గీతం యూనివర్సిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా 30 రకాల వ్యాధులకు టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు విచ్చేసి రోగులను పరామర్శించి మందులు అందజేశారు. రోగులకు అవసరమైన మందులు లతో పాటు అవసమైతే గీతం హాస్పిటల్ లో శస్త్ర చికిత్సలు కుడా చేయవలసింగా హాస్పిటల్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమం లో 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుదుమూరి గోవింద్, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, 11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, 13 వ అధ్యక్షులు పాత్రకోండ ధర్మారావు, 9 వ వార్డు అక్కరబోయిన రాంబాబు,మజ్జి రమణి, తూర్పు నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షులు కొండమ్మ, రాధమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు లేని భారతదేశం సృష్టించుకుందాం



మునగపాక అక్టోబర్ 16 మేజర్ న్యూస్ ఆదర్శవంతమైన భారతదేశం కోసం బాల్యవివాహాలు లేని భారతదేశంగా రూపొందించుకుందామని సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు బాల్య వివాహాలు అరికట్టడం కోసం అవగాహన కల్పించేందుకు వాడ్రాపల్లి సచివాలయ పరిధిలో సోమవారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బందితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసి ఊరేగింపు జరిపారు

# వెదుళ్ల నరవలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం




**సబ్బవరం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని విలీన గ్రామమైన జీవీఎంసీ 88 వ వార్డు వెదుళ్లనరవ లో సోమవారం ఉదయం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష లో ప్రతి ఇంటికి వైద్యులు వెళ్లి ఆరోగ్య సమస్యల్ని గుర్తించి వైద్యాన్ని అందిస్తున్నారు అని అన్నారు. గతంలో హాస్పిటల్ కి వెళ్లిన రోగానికి తగిన మందులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని నేడు ఫామిలీ హెల్త్ స్ కాన్సెప్ట్‌తో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు అని అన్నారు. జోన్6 పట్టణ సహాయ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,తమ సిబ్బంది ఇంటింటికి వచ్చి హెల్త్ చెకప్ చేస్తారని ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంమీద సుమారు 7వేల మెడికల్ క్యాంప్ లలో 30 లక్షల పైగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సర్వసిద్ది బోరయ్య, ఏపి శిష్ట కరణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేఖర్ మంత్రి శ్రీనివాస్ పట్నాయక్, చట్టి తాతారావు, బొట్ట ముత్యాలు, ఎం సత్యనారాయణ, పల్లా చిన్న, శెట్టి అప్పారావు, నరాపిన్ని అప్పలరాజు,వాలంటీర్ లు గృహ సారథులు పాల్గొన్నారు..

# పోలీసులు అదుపులో జనసేన చోడవరం ఇంచార్జ్



**రావికమతం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజవర్గ జనసేన ఇన్చార్జ్ పి వి ఎస్ ఎన్ రాజును పోలీసులు అతని స్వగృహంలో నిర్బంధించారు. విశాఖ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గోవాడ చక్కెర కర్మాగార రైతుల సమస్యలపై పార్టీ తరపున వినతిపత్రం ఇచ్చేందుకు సోమవారం ఆయన స్వగృహం కొత్తకోట నుండి బయలుదేరేందుకు సిద్ధపడ్డారు. ఈ నేపథ్యంలో రోలుగుంట,కే కోటపాడు పోలీసులు రాజు ఇంటికి చేరుకొని సి ఆర్ పి సి 151 సెక్షన్ ప్రకారం గృహనిర్బంధం చేస్తున్నట్టు తెలిపారు. తమ శాఖ ఉన్నతాధికారులు ఆదేశం మేరకు సహకరించాలని పోలీసులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఈ వింత పోకడ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే చూస్తున్నామన్నారు ప్రజా సమస్యలపై పోరాడే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు దీనికి విరుద్ధంగా రాష్ట్రంలో పోలీస్ యంత్రాంగం వ్యవహరిస్తుందని ఆక్షేపించారు.

# బాల్యవివాహాలపై అంగన్వాడీలు ర్యాలీ



**గొలుగొండ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్‌పురంలో సర్పంచ్‌లోచల సుజాత ఆధ్వర్యంలో సోమవారం బాల్యవివాహాలపై అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యా ప్రమాణాలతో

# ప్రీస్కూల్స్ ఉండేలా ప్రభుత్వం చర్యలు

**- ఎంపిపి గొర్లి సూరిబాబు**



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని దెబ్బపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి 2 కేంద్రాన్ని అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన విద్యా ప్రమాణాలతో ప్రీస్కూల్ ఉండేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తూ ప్రీ స్కూల్లో విద్యా ప్రమాణాలను పరీక్షించారు. కాసేపు విద్యార్థులతో అఆలు, ఏబిసిడిలు రాయించి వాళ్ళ యొక్క విద్యా ప్రమాణాలను చూశారు. రికార్డులను తనిఖీ చేసి చిన్న చిన్న హెచ్చుతగ్గులు ఉంటే ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతో పాటు మెరుగైన, ఆరోగ్యకరమైన పోషణ అందించాలని, ఈ విషయంలో ఎటువంటి రాజీ పడవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిబ్బపాలెం ఎంపీటీసీ పెద్దాడ అచ్చియ్యమ్మ, వైసిపి జిల్లా యువజన విభాగ కార్యదర్శి పెద్దాడ రామ శంకర్, సర్పంచ్ పీలా ఉషా అప్పారావు, వైస్ సర్పంచ్ గండ్రెడ్డి దేవిక్రిష్ణ, వార్డ్ మెంబర్ మట్టా గణేష్, సచివాలయం కన్వీనర్ సూరిశెట్టి క్రిష్ణ, వైసిపి నాయకులు పెంటకోట రామకోటి, విల్లూరి సత్యనారాయణ, విరోతి సత్తిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగుంపేట నుంచి సాలికమల్లవరం

# వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర డిమాండ్**



**గొలుగొండ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం జోగుంపేట జంక్షన్ నుంచి సాలికమల్లవరం, పొగచెట్లపాలెం వెళ్లే రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ కనీసం మరమ్మత్తులు చేయించలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఉన్నారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇదే రోడ్డుపై ప్రయాణించినప్పటికీ ఈ రోడ్డు అభివృద్ధి కోసం కనీసం దృష్టిసారించక పోవడం శోచనీయమన్నారు. నాలుగేళ్ల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ రోడ్డు పెద్ద పెద్ద గోతులు ఏర్పడటంతో ప్రయాణాలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గర్భిణీలు ఆసుపత్రులకు తీసుకువెళ్లాలన్నా అవస్థలు పడే పరిస్థితి ఉందన్నారు. ఈ రోడ్డుకు కనీస మరమ్మత్తులకు చేయలేని దుస్థితిలో పాలకులు, ఆర్‌అండ్‌బి అధికారులు ఉన్నారని విమర్శించారు. ఇక్కడ అధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయని, ఆ గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యం లేదన్నారు. తక్షణమే పాలకులు, ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్‌బాబు, లింగంపేట ఉప సర్పంచ్ లంక సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాయకులు వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శస్త్రచికిత్సకు 14 మంది గుర్తింపు

**వైద్యాధికారి దుర్గాప్రసాద్**



**రావికమతం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శస్త్ర చికిత్స అందించాల్సిన 14 మందిని గుర్తించడం సంతృప్తికరంగా ఉందని వైద్యాధికారి దుర్గాప్రసాద్ తెలిపారు మండలంలో చినపాచిలి గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 400 మంది రోగులకు అవసరమైన వైద్య సాయం అందించారు. వీరిలో 14 మందికి మెరుగైన ఆపరేషన్ అవసరమని భావించి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి, లంకెలపాలెం హెూమిబా ఆసుపత్రి, అనకాపల్లి జిల్లా ఆస్పత్రి విశాఖ కేజీహెచ్ కు సిఫార్సు చేసామని వైద్యాధికారి దుర్గాప్రసాద్ తెలిపారు. వీరు ఎదుర్కొంటున్న రోగాలను ప్రాథమిక దశలో గుర్తించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష దోహదపడిందన్నారు. సిఫార్సు చేసిన ఆసుపత్రిలో వీరికి సంతృప్తికర మైన వైద్యం అంది నూరు శాతం రోగం నయమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ శిబిరానికి వచ్చిన రోగులను వైద్యులు జి శ్రీనివాస్, హిమబిందు, శ్రీ రజని, విజయ్ కుమార్ నాతో పాటు దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎండిఓ వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎల్‌పురంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**గొలుగొండ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్‌పురంలో సోమవారం సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిటికెల భాస్కర్‌నాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మాట్లాడుతూ నిరుపేదలకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, వైద్యులు గాయత్రి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కాలినడకన విజయవాడ

# బయలుదేరిన భవానీలు



**గొలుగొండ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం చోద్యం గ్రామం నుంచి భవాని భక్తులు సోమవారం ఉదయం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంకు కాలినడకన బయలుదేరారు. పలు గ్రామాలు పట్టణాలు దాటుకుంటూ అమ్మవారి దర్శనానికి చేరుకోవడం జరుగుతుందని, ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో రాత్రిపూట బస చేసి మరుసటి రోజు మళ్లీ పయనమై విజయవాడ చేరుకొని అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# అగ్ని బాధితులకు నిత్యావసరాలు, బట్టలు పంపిణీ



**గొలుగొండ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన గొలుగొండ మండలం గుండుపాల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు నర్సీపట్నంకు చెందిన వైసిపి నాయకులు వీరమాచినేని శ్రీనివాసరావు(కన్ను శ్రీను) అండగా నిలిచారు. మూడు రోజుల క్రితం సంబంధించిన అగ్ని ప్రమాదంలో గుండుపాలకు చెందిన పంపన బోయిన రాజబాబు, తాతాలు అనే ఇద్దరు వ్యక్తులకు చెందిన తాటాకు ఇళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దుస్తులు, బంగారం, వెండి, నగదు, ఆహార సామాగ్రి కాలి పోయాయి. రెండు కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. విషయం తెలుసుకున్న నర్సీపట్నంకు చెందిన కన్ను శ్రీను మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. సోమవారం గ్రామానికి వెళ్లి గ్రామ సర్పంచ్ జోగా రామకృష్ణ, గ్రామ పెద్దల సమక్షంలో ఆహార సామాగ్రి, వస్త్రాలు, దుప్పట్లు, బాధిత కుటుంబాలకు సహాయంగా అందజేశారు.

# బాల్య వివాహాలు తల్లి బిడ్డల ఆరోగ్యానికి ప్రమాదం

**- ఏపిఎం గాంధీ ప్రసాద్**



**కొయ్యూరు, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకమని, తల్లి బిడ్డల ఆరోగ్యానికి ప్రమాదకరమని ఏపిఎం గాంధీ ప్రసాద్ తెలిపారు. బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలను ఏపీఎం వారికి వివరించారు. మైనర్ బాలికలకు వివాహం చేయటం వల్ల వారి ఆరోగ్యం క్షీణించడమే కాకుండా ప్రాణాలను కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వారికి పుట్టిన బిడ్డలు సైతం అనారోగ్య సమస్యల పాలవుతారని తెలిపారు. బాల్య వివాహాలను నివారించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని చిన్న వయసులో చేయటం చట్టరీత్యా నేరమని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ మానవహారం నిర్వహించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాల్య వివాహాలు అరికట్టే బాధ్యతను తామంతా చేపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మధుబాబు రాజబాబు రవణమ్మ అప్పలనరస పలువురు వివోఏ లు గ్రామైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మత్స్యకారుడి వలకి చిక్కిన ఖరీదైన చేప



**పాయకరావుపేట, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం పెంటకోట సముద్ర తీరంలో చేపల మన్నియ్య అనే మత్స్యకారుని వలకు ఖరీదైన భారీ చేప చిక్కింది. ఆ చేప పేరు కెచ్చిల అని సుమారు 22 కేజీల బరువు ఉందని మన్నియ్య తెలిపారు. అక్షరాల 3 లక్షల 20 వేల రూపాయలకు ఆ చేపను విక్రయించినట్లు మత్స్యకారుడు తెలిపాడు. ఇటువంటి చేపలు చాలా అరుదుగా వలకి చిక్కుతుంటాయని పెంటకోట మత్స్యకారులు తెలిపారు.

# రాచపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



**మాకవరపాలెం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం రాచపల్లిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించా రు. ఈ శిబిరానికి రామన్నపాలెం, రాచపల్లి పంచాయతీల రోగులు భారీగా హాజరయ్యారు. వీరికి ప్రత్యేక వైద్యులు వైద్య సేవలు అందించి, మందులు పంపిణీ చేశారు. సుమారు 250 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జడ్పీటీసీ సత్యవేణి, ఎంపీడీవో అరుణశ్రీ పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే ఆరోగ్య సురక్ష లక్ష్యం

**- ఎంపీపీ బడుగు రమేష్**



**కొయ్యూరు, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరినీ సంపూర్ణ ఆరోగ్య వంతులను చేయటమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. మండలంలోని శరభన్నపాలెం సచివాలయంలో ఎంపీడీవో సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితులను సైతం ధైర్యంగా ఎదుర్కొని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం అమలుపరిచే ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు ఎంతో చేరువుగా మేలు చేకూర్చే విధంగా ఉంటుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లోని రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలను ఆరోగ్యవంతులు గా ఉంచడమే కాకుండా రోగాలను పూర్తిగా నివారించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సత్యనారాయణ ఎంపిటీసీ సోమగాంధీ రెవెన్యూ వైద్యశాఖ సచివాలయ సిబ్బంది వైసిపి మండల అధ్యక్షుడు బాబులు పార్టీ సీనియర్ నేతలు సత్యనారాయణ సుధాకర్ తదితర పలువురు పాల్గొన్నారు.

# సివిల్స్ రాత పరీక్షకు 334 మంది హాజరు



**అరకులోయ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అరకులోయ కేంద్రంగా పాడేరు ఐటిడిఏ సోమవారం నిర్వహించిన సివిల్స్ ఉచిత శిక్షణ రాత పరీక్షకు334 మంది గిరిజన యువతీ, యువకులు హాజరయ్యారు. 367 మంది అభ్యర్థిని, అభ్యర్థులు పరీక్ష రాయల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల 33 మంది యువతీ, యువకులు పరీక్షకు హాజరు కాలేకపోయారు. స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ కేంద్రీకృత బాలుర ఆశ్రమోన్నత పాఠశాల, స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలల్లో అధికారులు పరీక్ష నిర్వహించారు. పగడ్బందీ ఏర్పాట్ల మధ్య సివిల్స్ ఉచిత శిక్షణ రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. రాత పరీక్ష నిర్వహణ విధానాన్ని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలబాలికల ఆశ్రమాన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేసి పరీక్ష నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది సీనియర్ ప్రభుత్వాధికారులు, సీనియర్ ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో సివిల్స్ ఉచిత శిక్షణ రాత పరీక్ష నిర్వహించడం విశేషం.

# జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం

**- ఎంపిపి గొర్లి సూరిబాబు**



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలంలో గల సిహెచ్ న్ అగ్రహారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు రిబ్బన్ కట్ చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకి ఆరోగ్యపరంగా ఉన్న సేవలు అన్నింటికీ స్పెషలిస్ట్ వైద్య బృందం అంతా గ్రామంలో ఒక దగ్గరే ఉండి ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని పరీక్షలు చేసి ఎటువంటి ఇబ్బందులు ఉన్న బయట ఆసుపత్రికి ప్రభుత్వం ద్వారానే పంపించి మెరుగైన వైద్య చర్యలు చేపట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ ప్రాంత ప్రజల తరఫున తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి ఆరోగ్యం సర్వే చేసి ఆ యొక్క డేటా అంతా సేకరించి భవిష్యత్తులో వాళ్ళకి ఏ రకంగా అనారోగ్య సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ప్రతి పేదవానికి కూడా మెరుగైన వైద్యం సహాయం అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో అంగన్వాడి టీచర్స్ పెట్టిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఈఓపిఆర్డి, స్పెషలిస్ట్ డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, గ్రామ సర్పంచ్ కొల్లిమల్ల గోవిందరావు, ఎంపీటీసీ కోరుకొండ అచ్చియ్యమ్మ, అర్జున నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ బంటు శ్రీనివాస రావు, గ్రామ కార్యదర్శులు, వార్డు మెంబర్లు, సంబంధిత అధికారులు, వాలంటీర్స్, హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రావెల్ తవ్విన ప్రాంతాన్ని పరిశీలించిన డిప్యూటీ తహసిల్దార్



**పాయకరావుపేట, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం పి.ఎల్ పురం గ్రామంలో కొంతమంది అక్రమంగా తవ్వకాలు జరిపి గ్రావెల్ తరలిస్తున్నారని కథనాలు పత్రికల్లో ప్రచురించబడ్డాయి.దీనిపై స్పందించిన పాయకరావుపేట డిప్యూటీ తహసిల్దార్ కే.నూకరాజు తన సిబ్బందితో కలిసి సోమవారం గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరిగిన చోటును పరిశీలించారు.ఈ మేరకు అక్రమ తవ్వకాలు నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్.ఐ, వీఆర్వో ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ త్రినాథ్,వీఆర్వో రాజేష్, సర్వేయర్ సత్తిబాబు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యమే లక్ష్యం



**ఆనందపురం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి లక్ష్యమని గండిగుండం సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గండిగుండం గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సరికొత్త పంథలో ఈ కార్యక్రమం నడుస్తుందన్నారు. అందరికీ ఆరోగ్యం నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంద న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 640 మందికి వైద్య పరీక్షల కోసం టోకెన్లు ఇవ్వగా 590 మందికి వైద్య సేవలు అందించా రు. ఇందులో భాగంగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి మండల స్పెషల్ ఆఫీసర్ సత్య పద్మ, స్థానిక సర్పంచ్ శ్రీనివాస రావులు ఘనంగా సన్మానించారు. అనంతరం జగనన్న సురక్ష కిట్లను అందజేశారు.

# త్వరితగతిన ధాన్యం సేకరణ ఏర్పాట్లు పూర్తిచేయాలి

## జాయింటు కలెక్టరు కె.ఎస్.విశ్వనాధన్



విశాఖపట్నం, అక్టోబరు 16, మేజర్‌న్యూస్: ధాన్యం సేకరణకు సంబంధించిన ఏర్పాట్లను వారం రోజులలో పూర్తిచేయాలని జాయింటు కలెక్టరు కె.ఎస్.విశ్వనాధన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జాయింటు కలెక్టరు చాంబరు లో నిర్వహించిన సమావేశంలో ధాన్యం సేకరణ ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు విశ్వనాధన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన పనులపై తీసుకున్నచర్యల నివేదికలను తదుపరి సమావేశంలో సమర్పించాలని, నిర్లక్ష్యం చేసిన అదికారులపై కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయశాఖ గ్రామ, మండల స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రైతు భరోసా కేంద్రానికి నాలుగు లేక అయిదు వాహనాలు కేటాయించి ట్యాగింగు చేయించాలన్నారు. మిల్లర్లు రిజిస్ట్రేషను, వే బ్రిడ్జి టాగింగు పూర్తిచేయాలని, సి.సి.కెమేరాలు, డయ్యర్లు సిద్ధంచేయాలని, అవసరమైన గన్నీబ్యాగులు రైతుభరోసా కేంద్రంవారీగా సిద్ధంచేయాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఇ-క్రాప్, వాహనాలు గుర్తింపు రిజిస్ట్రేషను వివరాలను ప్రతిరోజు నివేదించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సివిల్ సప్లయి జిల్లా మేనేజరు ఐ. రాజేశ్వరి, జిల్లా సప్లయి అధకారి సూర్యప్రకాశరావు, వ్యవసాయశాఖ, మార్క్ఫెడ్, రవాణాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### అర్జీదారుల్లో సంతృప్తిస్థాయి పెరగాలి.-జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్



విశాఖపట్నం, అక్టోబరు 16, మేజర్‌న్యూస్: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం మరియు పలు విషయాల పై అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంకు వచ్చే అర్జీదారులు పరిష్కార విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే రీఓపెన్ అయిన అర్జీలు, సంతృప్తి చెందని దరఖాస్తులు, ఏ.పి పోర్టల్ లలో పెండింగ్ లో ఉన్న అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. వచ్చిన అర్జీలు నిర్ణిత గడువులోగా పరిష్కరించబడాలని ఆదేశించారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 151 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ పూర్ణిమా దేవి, జివిఎంసి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలి



విశాఖపట్నం, అక్టోబర్ 16: బాల్య వివాహ రహిత సమాజాన్ని తయారు చేయాలని డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి పేర్కొన్నారు. సోమవారం డిఆర్డిఏ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ తయారు చేయుటకు తమ వంతు బాధ్యత వహిస్తామని స్వయం సహాయక సంఘాలు ప్రతిజ్ఞ చేశాయి. డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు స్వయం సహాయక సంఘాలన్ని ప్రతిజ్ఞ చేయాలన్నారు. బాల్య వివాహం వలన జరిగే దుష్పరిమాణాలు సమాజంలో అందరికీ తెలియజేయాలని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహము చేయకూడదన్నారు. బాల్య వివాహంలో పాల్గొనడం మరియు ప్రోత్సహిండం చట్టప్రకారం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నార్ను కుటుంబంలో అమ్మాయిల పట్ల ఎటువంటి వివక్ష చూపించకూడదని, వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుటకు ప్రోత్సహించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘ సమావేశాలలో, విద్య, బాల్య వివాహాలు, రక్త హీనతపై తప్పనిసరిగా చర్చించాలన్నారు. బాల్య వివాహ రహిత స్వయం సహాయక సంఘాన్ని, గ్రామ సంఘాన్ని, మండల సమాఖ్యను, జిల్లా సమాఖ్యను తయారు చేయడం సంబధించిన కార్యక్రమాలలో సంఘ సభ్యులు చురుకుగా పాల్గొనాలన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ మరియు బాల్య వివాహ రహిత భారత్ తయారు చేయడం కొరకు ప్రతిఒక్కరు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి పూర్ణిమ దేవి, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు

# వెల్కమ్ సీ ఎం సార్!





అనకాపల్లి రూరల్, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా పరవాడలోని జె.ఎన్ ఫార్మాసిటీ, అచ్యుతాపురం ఏపీఎస్ఈజెడ్ లోని లారస్ ల్యాబ్ వద్ద భూమి పూజ, ప్రారంభోత్సవం చేసేందుకు సోమవా రం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ ఐపీఎస్., అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# సి. రాఘవాచారి మీడియా అకాడమీ ఛైర్మన్ నేడు విశాఖ రాక

### సాయంత్రం స్థానిక మీడియా మిత్రులతో ప్రత్యేక సమావేశం

విశాఖపట్నం, అక్టోబరు 16, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ సి. రాఘవాచారి మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మంగళవారం విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం ద్వారకా తిరుమల పర్యటన ముగించుకొని సాయంత్రం 5:00 గంటలకు సింహాచలం దేవస్థానం పరిధిలోని ఆనంద నిలయానికి చేరుకుంటారు. కాసేపు విశ్రాంతి తర్వాత నరసింహ స్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం 7:00 నుంచి 7:30 గంటల వరకు స్థానిక మీడియా మిత్రులతో ప్రత్యేకంగా సమావేశం అవుతారు. రాత్రికి స్థానిక ఆనంద నిలయంలో బస చేస్తారు. బుధవారం ఉదయం రోడ్డు మార్గం ద్వారా విజయనగరం చేరుకుంటారు.

# విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ధన్యవాదముల



విశాఖపట్నం, అక్టోబరు 16, మేజర్‌న్యూస్: : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా పాకలపాటి రవి రాజు గారిని, బ్యాంకింగ్ సెల్ కన్వీనర్ గా కె.వి రమణ నియమించినందుకు ముందుగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ధన్యవాదములు తెలియజేస్తూ విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పివివి ప్రసాద్ రావు పట్నాయక్ గారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీ మేడపాటి రవీంద్ర గారి చేతుల మీదుగా పాలకపాటి రవి రాజు కె.వి రమణ సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేశ్వర్ రావు గారు, ధర్మవతి గారు, సత్తి రాజు గారు, లెంక శ్రీరామ్ పొట్నూరి వెంకటకృష్ణా రావు గారు, కనకల పాపారావు గారు,కంట్రెడ్డి సత్యనారాయణ గారు, పాల్గొనడం జరిగింది.

# ట్రాన్సిట్ అకానిడేషన్ కోసం కమిటీ సమావేశం

విశాఖపట్నం అక్టోబర్ 16 : ఉత్తరాంధ్ర అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల పర్యటనల సందర్భంగా విశాఖపట్నం లో ట్రాన్సిట్ అకామడేషన్ కొరకు అవసరమైన వసతి ఏర్పాట్లపై ఏర్పాటైన కమిటీ వి ఎం ఆర్ డి ఎ కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మి అధ్యక్షతన, కమిటీ మెంబర్లు స్పెషల్ సి. ఎస్. ఫైనాన్స్ ఎస్. ఎస్. రావత్, సెక్రటరీ (జి ఏ డి ) పోలా భాస్కర్ వారు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యాలయాలలో వసతి సౌకర్యాలు సంబంధిత అంశాల పై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జి వి ఎం సి కమీషనర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాధన్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు

విశాఖపట్నం, అక్టోబరు 16: విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో ఒక రోజు పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం 10.35 నిముషాలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకొన్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పర్యటన అనంతరం సాయంత్రం 3:50 గంటలకు తిరిగి విశాఖ విమానాశ్రయానికి చేరుకొన్నారు. అనంతరం 3:57 గంటలకు విజయవాడకు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారువిమానాశ్రయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐటి శాఖామాత్యులు గుడివాడ అమర్ నాద్, తితిదే మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లిఖార్జున, పోలిసు కమిషనరు ఎ.రవి శంకర్, జి.వి.యం.సి.కమిషనరు సాయికాంత్ వర్మ, డి.సి.సి.బి. ఛైర్మన్ కోలా గురువులు, ఆర్.డి.ఒ. హుస్సేన్ సాహెబ్ తదితరులు ముఖ్యమంత్రి కి ఘన వీడ్కోలు పలికారు.

# డిసిసి అధ్యక్షులుకు ఘన సన్మానం



**వి మాడుగుల, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు పడాల కొండలరావు గారి ఆధ్వర్యం లో అనకాపల్లి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులు శ్రీ బొడ్డు శ్రీనివాస్ గారికి అభినందన సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముందుగా స్థానిక ఇందిరగాంధి,రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ బొడ్డు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధి,విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీకి పూర్వ వైభవం ను తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో అమరయ్య శెట్టి గారు, బి రాజు గారు, కె వి సత్యనారాయణ గారు,కె నూక అప్పారావు గారు, చీకటి పరదేశి గారు, పేరపు అప్పన్న దొర గారు,మురుకుర్తి అప్పారావు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

### వైకాపా ది రైతు దగా పార్టీ

### గత ఏడాది కంటే 66 శాతం వర్షపాతం తక్కువ

### అనకాపల్లి నీ కరువు జిల్లాగా ప్రకటించాలనీ జిల్లా కలెక్టర్ కి



అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లి జిల్లాలో పర్యటిస్తున్న జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు.తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన జిల్లాలో వేలాది మంది రైతులు నష్టాల్లోకి వెళ్లిపోయారని అన్నారు.అనకాపల్లి జిల్లాను వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు జగన్ మోహన్ రెడ్డి బజన తప్పా రైతులు భాధలు పట్టించుకోవడం లేదు అని ఎద్దేవా చేశారు. వైకాపాది రైతు దగా పార్టీ అని ఆరోపించారు.జిల్లాలో గత ఏడాది కంటే 66శాతం తక్కువ వర్షపాతం నమోదైంది అని అన్నారు. అనకాపల్లి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021-22 లో 824.9గా,2022-23 లో 669.0 గా వర్షపాతం ఉండగా ఈ ఏడాది 603.6మాత్రమే ఉందని అన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ కి, పవన్ కళ్యాణ్ పెల్లిలు కోసం, చంద్రబాబు, లోకేశ్ లను విమర్శించడం తప్పా జిల్లా సమస్యలపై దృష్టి లేదని అన్నారు. గత ఏడాది వర్షాలు వల్ల జిల్లాలో వేలాది ఏకరాలలో పంటలు నాశనం అయితే కేవలం ఒక్క గ్రామానికే భీమాను ఇవ్వడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టిడిపి పరిశీలీకులు బొర్రా నాగ రాజు, పచ్చికూర రాము, షేక్ బాబర్,తలారి లక్ష్మి ప్రసాద్, చిది రెడ్డి శ్రీనివాసరావు, నాగ రాజు, మువ్వల సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కిస్నా డైమండ్, గోల్డ్ జ్యువెలరీ ను తీసుకువచ్చిన స్వర్ణ ప్యాలస్



శ్రీకాకుళం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:హరి కృష్ణ గ్రూప్‌చే తయారు చేయబడిన కిస్నా డైమండ్, గోల్డ్ జ్యువెలరీ తమ ఆభరణాల షోరూంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్టుస్వర్ణ ప్యాలస్ అధినేత నానాజీ చెప్పారు. వీరి ఆఫరింగ్ లలో విస్తృతమైన శ్రేణి ఉంగరాలు, చెవిపోగులు, పెండెంట్‌లు, మంగళసూత్రం, నెక్లెస్‌లు, బ్యాంగిల్స్, బ్రాస్‌లెట్స్ మరియు నాథ్ (నోస్ పిన్స్) ఉన్నాయన్నారు. అన్నీ 14 క్యారెట్, 18 క్యారెట్ డైమండ్, బంగారంతో నూరు శాతం సర్టిఫికేషన్, బీఐఎస్ హాల్‌మార్క్‌లతో రూపొందించబడ్డాయన్నారు. నాణ్యత స్వచ్ఛత పట్ల కిస్నా యొక్క అచంచల మైన నిబద్ధత, వారి పారదర్శక వినియోగదారులకు ఉపయోగమన్నారు. కిస్నా డైమండ్ జ్యువెలరీ ఒక సంవత్సరం ఆభరణాల బీమా, 90 శాతం రిటర్న్ విలువ 95 శాతం మార్పిడి పాలసీతో పాటుగా జీవితకాల పాలిషింగ్‌తో సహా విలువైన ప్రయోజనాల శ్రేణిని అందిస్తుందని చెప్పారు.

# తెలంగాణ ఎన్నికల పరిశీలకురాలిగా శాంతకుమారి




**అరకులోయ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన మహిళ నాయకురాలు పాచిపెంట. శాంతకుమారి నియమితులయ్యారు. నవ్యాంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ మహిళా విభాగం రాష్ట్ర చైర్పర్సన్, అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న గిరిజన మహిళను ఆ పార్టీ అగ్రనేతలు తెలంగాణ ఎన్నికల పరిశీలకురాలిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల పరిశీలకు రాలిగా వ్యవహరించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళ నాయకులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్ట. డిసౌజ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో పలు రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ మహిళలను పరిశీలకులుగా నియమిస్తూ ప్రకటించారు. తెలంగాణ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన మహిళలకు హైదరాబాదులోని గాంధీభవన్లో ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించా రు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాణిక్యం ఠాకూర్, తెలంగాణ కోఆర్డినేటర్ సాహినపాలకరన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదివాసి మహిళా విభాగం చైర్పర్సన్ పాచిపెంట. శాంత కుమారి మాట్లాడుతూ గిరిజన మహిళ అయిన తనను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా నియమించడం గర్వంగా ఉందని, ఈ నియామకం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎన్నికల పరిశీలకులుగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# జగనన్న సురక్షకు విశేష స్పందన

### - కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో సోమవారం సచివాలయ-6 పరిధిలో గల ప్రజలకు ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్టాప్ దగ్గర గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మితో కలిసి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని వీరు అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రజలకు సూచించారు. ప్రతి గడపకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయమని అన్నారు. పరీక్షలు చేయించుకుని వెళ్లిపోవడమే కాకుండా నిరంతరం వైద్యులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు మిమ్మల్ని పర్యవేక్షించి మీకు సలహాలు, సూచనలు ఇచ్చి ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించి ఇంటికి వచ్చేవరకు బాధ్యత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ ప్రసాద్, యూపీహెచ్సీ డాక్టర్ సుమన్ జీవీఎంసీ అధికారులు అంగన్వాడీ టీచర్లు సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వాలంటీర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో గిరిజన కార్మికుల నిరసన




**అరకులోయ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అపరిష్కృత సమస్యల పరిష్కారాన్ని కోరుతూ గిరిజన కార్మికులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో కార్మికులు నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం, కొత్తవలస ఉద్యాన నర్సరీ అండ్ శిక్షణ కేంద్రం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం ముఖద్వారాల ముంగిట గిరిజన కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పర్యవేక్షణలో పనిచేస్తున్న గిరిజన కార్మికులు ఉద్యోగ భద్రతకు నోచుకో లేకపోతున్నారన్నారు. దశాబ్దాల తరబడి గిరిజన సంస్కృతి మ్యూజియం, పద్మాపురం, కొత్తవలస హెచ్ ఎన్ టి సి లను నమ్ముకుని ఉన్న గిరిజన కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పాలకులు, అధికారులను కోరుతూ వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం కానరాలేదని ఉమామహేశ్వర రావు వాపోయారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల శాఖ కార్యదర్శి జె. భగత్ రాం, వర్కర్స్ యూనియన్ నాయకులు రాంబాబు, రాజు, గురువు, అప్పలరాజు, జగ్గారావు, పండు, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య భద్రతే మన ముఖ్యమంత్రి లక్ష్యం



**అక్కయ్యపాలెం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రజా ఆరోగ్య భద్రతే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వార్డు రేసపువానిపాలెం డా" వై.యస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 24వార్డు 1086123 సచివాలయం పరిధికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపులో ముఖ్య అతిథిగా కె.కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. వై.యస్.ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకంలోకి చేర్చడం జరిగిందని ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చైన కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకు రావడం జరిగింది ఆయన అన్నారు. ఒకవేళ ఆ వైద్యం ఆరోగ్యశ్రీ లోకి రాని ఎడల హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని దానికి సంబంధించిన బిల్స్ సీఎం కార్యాలయానికి సబ్మిట్ చేస్తే సి.యం.ఆర్.ఎఫ్ ద్వారా ఆ ఖర్చులు రియంబర్స్మెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్,పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్,పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు మండల కన్వీనర్ మురళీ క్రిష్ణ రెడ్డి,యం.సునీల్,దల్లి రామకృష్ణ రెడ్డి,కె.చిన్నా,24వార్డు నాయకులు, పెద్దలు, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, మెడికల్ సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంజావతి కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు

### మండలపరిషత్ నిధులతో కాలువలోగుర్రపుడెక్క తొలగింపు చర్యలుచేపట్టినఎంపీపీరామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు



గరుగుబిల్లిఅక్టోబర్ 16మేజర్ న్యూస్: జంజావతికాలువ ద్వారామండల పరిధిలోని ఆయాగ్రామాలకుసాగునీరు అందించేందుకుకాలువలో పేరుకుపోయినగుర్రపుడెక్కను తొలగించేందుకు నిధులు మంజూరుచేయడం జరిగిందని మండలపరిషత్ అధ్యక్షులు. ఉరిటి.రామారావు,ఉమ్మడి జిల్లాలజిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల.బాపూజీనాయుడులు అన్నారు. పార్వతీపురం మండలంబాలగుడబ గ్రామంసమీపమునుంచి జంజావతి కాలువలోఉన్న గుర్రపుడెక్కనుతొలగించేందుకు దాదాపునాలుగు లక్షలరూపాయలు మండల పరిషత్ నిధులుమంజూరుచేశారు.కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను యుద్ధప్రాతిపదికన తొలగించేందుకు సోమవారంఎంపీపీ రామారావుతోపాటు జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయడులుపనులు ప్రారంభించారు.అనంతరం వారుమాట్లాడుతూజంజావతి కాలువలో గుర్రపుడెక్క పేరుకుపోవడంతో మండలంలోని ఉల్లిభద్ర, సీతారాంపురం,కొంకడివరం, తులసిరామినాయుడువలస,గొల్లవానివలస, గొట్టివలస,గరుగుబిల్లి, పెద్దూరు,గ్రామాలకు చెందినరైతులు సాగునీరుఅందక తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ఈమేరకుకాలువలోనిగుర్రపుడెక్కనుతొలగించేందుకు మండలపరిషత్తునిధులు దాదాపునాలుగులక్షల రూపాయలుమంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలనిజంజావతిప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోను.చంద్రశేఖర రావు,బోనుసురేష్ కుమార్,నల్ల. శ్రీరాములు నాయుడు,అక్కేన.రామకృష్ణతదితరులుపాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి సాదర స్వాగతం



ఆనందపురం. అక్టోబర్ 16. మేజర్ న్యూస్ విశాఖ జిల్లా లో పరిది లో గల ఐటి సెజ్ నందు నూతనంగా నిర్మించబోయే ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ తో పాటుగా పరవాడ ఫార్మాసిటీ లో యూ.జియు ఫార్మా సంస్థ మరియు అచ్యుతాపురం సెజ్ లో లారస్ ల్యాబ్ యూనిట్ పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

## బాల్య వివాహ రహిత రాష్ట్రంగా రూపొందిద్దాం

### పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన




విజయనగరంబ్యూరో అక్టోబర్ 16:(మేజర్ న్యూస్): బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించి, బాల్య వివాహ రహిత రాష్ట్రాన్ని రూపొందిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ, వాటి నిషేధ ఆవశ్యకతను వివరిస్తూ, స్థానిక కోట జంక్షన్ నుంచి టిటిడి కళ్యాణ మండపం వరకు సోమవారం సాయంత్రం అవగాహనా ర్యాలీ జరిగింది. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ఈ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ బాల్య వివాహా రహిత రాష్ట్రంగా, దేశంగా, మన సమాజాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వీటి వల్ల ఎన్నో అనర్ధాలు కలుగుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలో బాల్యవివాహాలను చేయబోమని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐసిడిఎస్ పిడి బి.శాంత కుమారీ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు చేస్తున్న కృషిని వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే, అధికారులకు ఆ విషయాన్ని తెలియజేసి బాల్య వివాహాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ హిమబిందు, డి ఆర్ డి ఏపిడి సావిత్రి, కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదారులకు తక్షణ న్యాయం చేయాలి

### జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్



విజయనగరం క్రైమ్ అక్టోబర్16(మేజర్ న్యూస్):జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఆదేశాలతో అక్టోబరు 16న జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.సి.ఆర్.బి. సిఐ జే.మురళి, ఎస్.బి. సిఐలు కే.కే.వి.విజయనాధ్, ఈ.నరసింహమూర్తి, ఎస్ఐ లు వాసుదేవ్, ప్రభావతి , ఇతర అధికారులు పాల్గొన్నారు

## బిసిటి కెవికెలో ప్రపంచ ఆహార దినోత్సవం.



అచ్యుతాపురం అక్టోబర్ 16 మేజర్ న్యూస్..మానవాళికి ఆహారం చాలా ముఖ్యమని బ్రతకడానికి లగ్జరీ వస్తువుల కన్నా ఆహారమే ప్రధానమని బిసిటీ కృషి విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త బుర్ల శ్రీహరి రావు అన్నారు. సోమవారం బిసిటీ కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ ఆహార దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచమంతా విపత్తులు వచ్చినప్పుడు విలాస వస్తువుల కన్నా బ్రతికి ఉంటే చాలు అనుకునే వారే ఎక్కువ అని అందువల్ల ఆహారమే మనకు ప్రధానమని అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం ప్రత్యేకతను మరియు సమతుల ఆహారం గురించి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త దివ్య సుధ వివరించారు. ఆహారంలో పోషకాలతో కూడిన దినసులు ఉండేలా చూసుకోవాలని పీచు పదార్థం అధికంగా ఉన్న వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.చిరుధాన్యాల సాగు మరియు వాటిలో నూతన వంగడాల గురించి సేద్య శాస్త్రవేత్త డాక్టర్ వాన ప్రసాదరావు వివరించారువ్యవసాయ విద్యార్థులు చిరుధాన్యాల వంటల పోటీలలో పాల్గొన్నారు. సుమారు 24 రకాల చిరుధాన్యాలతో చేసిన వంటలను ప్రదర్శించారు. రైతులు మరియు వ్యవసాయ విద్యార్థులు సుమారుగా 172 మంది పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రవీణ్ రామడుగు, డాక్టర్ విజయర్ణా, శ్రీకాంత్ గౌడ, బాల మురళి, బండి నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## 20న పద్మనాభం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పద్మనాభం, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: పద్మనాభం మండల పరిషత సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీన పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ.కె.రాంబాబు అధ్యక్షతన జరుగుతుందని ఎం.పి.డి.ఒ. ఎం.విజయకుమార్ చెప్పారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ఎం.పీ.టీ.సీ.లు, సర్పంచలు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు హాజరవుతారని ఆయన తెలిపారు.

## ల్యాండ్ పూలింగ్ రైతులకు నష్టపరిహారంగా రిజిస్ట్రేషన్ పత్రాలు

పద్మనాభం, అక్టోబర్ 16, మేజర్ న్యూస్: జగనన్న కాలనీల నిమిత్తం మండలంలో పలు గ్రామాలలో ల్యాండ్ పూలింగ్ కి భూములు ఇచ్చిన రైతులకు ఈనెల20న భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా రిజిస్ట్రేషన్ పత్రాలను పద్మనాభం మండల కాంప్లెక్స్ లో అందజేయనున్నట్లు తహాశీల్దారు కె.వేణుగోపాలరావు చెప్పారు. తనివలస,రెడ్డిపల్లి, నేరెళ్లవలస గ్రామాలకు చెందిన భూముల ఇచ్చిన రైతులు సుమారు 450మందికి రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను అందజేయనున్నట్లు ఆయన అన్నారు.

## జగనన్నఆరోగ్యసురక్షపై ఇంటింటి సర్వే



గరుగుబిల్లిఅక్టోబర్ 16మేజర్ న్యూస్: జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమానికి సంబంధించి మండలపరిధిలోని పెద్దూ రుగ్రామలో వాలంటీర్లు,ఆశవర్కర్లుఇంటింటిసర్వేనిర్వహించారు.ప్రజారోగ్యపరిరక్షణే ధ్యేయంగాముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమాన్నిప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నేపథ్యంలో అధికారులు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుతగు చర్యలుచేపడుతున్నారు. ఇందులోభాగముగాజగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం నిర్వహించే ముందుఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం,అవసరమైనవారికి గ్రామా ల్లోనేఆరోగ్యశిబిరాలు నిర్వహించి వైద్యంఅందించడం,జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగాగ్రామ సచివాలయాలపరిధిలోనిఅన్నికుటుంబాలను సందర్శించి వివరాలు సేకరించడం జరిగిందనివాలంటీర్లు మద్రాపు. నాగభూషణరావు తదితరులుతెలిపారు.ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వైద్యాధికారులకుసమాచారంఅందించనున్నారు.ఇంటింటి సర్వేలో గుర్తించినవారికి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంనిర్వహించినరోజు స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య సహాయముఅందించనున్నారు.

## బేబినాయను కలిసిన టిడిపి నాయకులు

గరుగుబిల్లిఅక్టోబర్ 16మేజర్ న్యూస్: బొబ్బిలినియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బేబి నాయననుమండల తెలుగుదేశం పార్టీనాయకులుసోమవారంఎర్రన్నగుడిజంక్షన్లోమర్యాదపూర్వకంగాకలిశారు. కురుపాములో కేంద్ర మాజీ మంత్రి వైరి చర్ల.కిషోర్ చంద్రసూర్యనారాయణదేవ్ నుబేబినాయననుకలిసి వస్తున్నసందర్భంగామండల పరిధిలోని ఎర్రన్నగుడిజంక్షన్లో కురుపాంనియోజకవర్గం తెలుగుయువతఅధ్యక్షులు వావిలపల్లి దివాకర్,మండల తెలుగుయువతఅధ్యక్షులు బొత్స.జగదీష్ తదితరులుకలిశారు.ఈ సందర్భంగా పార్టీకిసంబంధించి నపలువిషయాల పైకొద్దిసేపు మాట్లాడుకున్నారు.

## ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రారంభం

విశాఖపట్నం మేజర్ న్యూస్, : వేడుక అనేది ఏ కుటుంబానికైనా మధురానుభూతులను మిగులుస్తుందని మూమెంట్ ఆఫ్ కమిట్మెంట్ ని కొత్త సీజన్లో ప్లాటినం లవ్ బ్యాండ్లతో సెలబ్రేట్ చేసుకునేందుకు ప్లాటినం బిల్ ఇంటర్నేషనల్(పి జీ ఐ )లవ్ బ్యాండ్ల కొత్త కలెక్షన్ ప్రారంభించారని మీడియా ప్రతినిధి తెలిపారు ఇవి ప్రముఖ జ్యువెలర్స్ రిటైల్ స్టోర్ లలో లభిస్తాయని అని,ప్లాటినం లవ్ బ్యాండ్లు ఒక అద్భుత కళాఖండమని గాడమైన బంధమని ఈ ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు సరిగ్గా సరిపోతాయని, సాటిలేని బలం కలిగిన అరుదైన మెటల్ అని ఆకర్షణీయమైన అద్భుతమైన సేకరణ మనసుకు నచ్చుతుందని తెలిపారు.

# చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని తక్షణమే విడుదల కావాలని దుర్గాదేవికి నవ హారతులతో పూజలు

**మునగపాక, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పై పెట్టిన తప్పుడు కేసులు అక్రమ అరెస్టు నుండి త్వరగా బయటపడాలని ఉద్దేశంతో శ్రీ దుర్గా దేవి నవరాత్రుల్లో భాగంగా కృష్ణరాజు కాలువ లో గంగకి తొమ్మిది రకాల హారతులతో కూడిన నవ హారతులు తో సోమవారం రాత్రి పూజించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ నవ హారతులతో చంద్రబాబు నాయుడు గారికి పెట్టిన దరిద్రాలన్నీ తుడుచుకుపోవాలని అలాగే చంద్రబాబు నాయుడు పై ఈ ప్రభుత్వ దాస్టికా లు కక్ష సాధింపు చర్యలు అన్ని ఈ హారతులతో పటాపంచల్ అయిపోవాలని కోరారు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ఈ ప్రభుత్వంలో ఒక రకమైన భయం పుట్టిందని ఈరోజు రాష్ట్రంలోని ప్రజలు తెలుగుదేశం పార్టీ పట్ల చంద్రబాబు నాయుడు గారి పట్ల చూపుతున్న ప్రేమానురాగాలు చూస్తుంటే ఈ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు ఎక్స్ ఎంపీపీ మొల్లేటి సరళ ఎక్స్ వైస్ ఎంపీపీ ఉల్లింగల గోవిందా అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్ క్లస్టర్ ఇన్చార్జెస్ మొల్లేటి సత్యనారాయణ కొర్రపాటి వీర రాజశేఖర్ కాండ్రేగుల నాయుడు కర్రీ రామ నాగేశ్వరరావు మండల తెలుగు యువత అధ్యక్షుడు ఉల్లింగల సంతోష్ ఒంపోలు గ్రామ శాఖ అధ్యక్షుడు



ఉల్లింగ్ల సత్తిబాబు మండల ఐ టి డి పి ఇన్చార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు సబ్బి శ్రీనివాసరావు ఎల్లపు శ్రవణ్ మండల కార్యవర్గ సభ్యులు సారిపల్లి ప్రసాదు, భీముని జగదీశ్వరరావు పుసర్ల సత్యనారాయణ సూరిశెట్టి శివాజీ కాండ్రేగుల నాగేంద్ర పాలుపిని అప్పారావు కరణం బుజ్జి పెతకం శెట్టి రాజు నాయుడు అరబుపాలెం నాగులపల్లి, వాడ్రాపల్లి పాటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డెడ గంగాధర్ పొలమరశెట్టి నాగు సూరిశెట్టి రాము కొయ్య రమణ పల్లా సన్యాసిరావు ఎర్ర రాము ఎక్సమ్ పి టి సి బొద్ధపు శివ తోటాడ గ్రామ శాఖ కార్యదర్శి పోలమరశెట్టి మురళి ఆడారి శ్రీనివాసరావు బొద్దపు రామునా యుడు గొన్నా బత్తుల అచ్యుతరావు పుర్రె గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అనిత



**నక్కపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం చిన్నదొడ్డి గొల్లు గ్రామంలో దుర్గమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు ,పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆమెతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు ,అమలకంటి అబద్ధం, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు ,మండల టిడిపి శ్రేణులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## సీడ్ ఆర్గనైజేషన్ వారి బాల్య వివాహాలుపై అవగాహనా ర్యాలీ




**కె కోటపాడు, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** సీడ్ ఆర్గనైజేషన్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో కె కోటపాడు లో సోమవారం ఉదయం బాల్య వివాహాలు పై కళాశాల విద్యార్థిని లు తో కలసి ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్ బాబు మాట్లాడుతూ, ఆడపిల్లల తల్లిదండ్రులు కి బరువు గా భవిచవద్దు అని వారిని మన బాధ్యత గా స్వీకరించి వారికి బంగారు భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. వారిని బాగా చదివిస్తే వారే మనకు చివరి దశలో ఆసరాగా నిలుస్తారు అని వారికి పెళ్లి చేసి వారిని వదిలించుకోవలనే ఆలోచన ఎట్టిపరిస్థితుల్లోనూ తల్లిదండ్రులు కి రాకూడదని అన్నారు. మన సీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి నాంది ఉషా రాణి మాట్లాడుతూ,బాలలకు అందుబాటులో న్యాయం, బాల్య వివాహ రహిత భారతదేశం గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలు వల్ల అమ్మాయి లకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి అని వారు బాల్య జీవితాన్ని చిదిమే కడుపు లో బిడ్డని మోసే విదంగా పరిస్థితులు ఉండకూడదు అని ఆమె అన్నారు. బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని లు తో పాటు సిబ్బంది, సచివాలయం మహిళ పోలీసుఅంగన్వాడీ టీచర్లు, ఆయా లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిరోధానికి సహకరించండి

### సీడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ రాజు




**రావికమతం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు నిరోధానికి బలమైన చట్టం ఉన్నప్పటికీ అడపాదడపా మారుమూల గ్రామాల్లో నేటికీ బాల్యవివాహాలు కొనసాగుతూనే ఉన్నాయని సీడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహ రహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల్లో ఈ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అనేక దుష్పరిమాణాలు సంభవిస్తున్నాయని గుర్తించిన ప్రభుత్వం 2007లో బాల్య వివాహాల నిషేధిత చట్టం రూపొందించిందన్నారు ఇది 2007 నవంబర్ నుంచి అమల్లో ఉందని ఆయన తెలిపారు 18 ఏళ్ళు నిండిన ఆడపిల్ల, 21ఏళ్ళు నిండిన పురుషుడు మాత్రమే వివాహానికి అర్హులన్నారు దీనికి విరుద్ధంగా వివాహాలు చేసుకున్న ఎడల ఇరువురు పైన కేసు నమోదు చేసి కఠిన శిక్షలు అమల్లో ఉన్నాయన్నారు ఈ సామాజిక రుగ్మత రూపుమాపెందుకు ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని కోరారు. బాల్య వివాహాలు గుర్తించిన నేపథ్యంలో మండల స్థాయిలో పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

### నక్కపల్లి డిగ్రీ కళాశాల శంకుస్థాపన

## మీ చేతులతో చేయాలి

### ముఖ్యమంత్రి జగన్ కోరిన వైకాపా రాష్ట్ర నేత వీ సంరామకృష్ణ



**నక్కపల్లి, అక్టోబర్ 16, మేజర్ న్యూస్:** అన్నా జగనన్న పాదయాత్రలో మీరు ఏమైతే మాట ఇచ్చారో ఆ మాట ప్రకారం ఎన్నో సంవత్సరాలాగా ఎదురుచూస్తున్న నక్కపల్లి డిగ్రీ కళాశాల కలను నెరవేర్చిన మీకు ఏమిచ్చినా పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు రుణం తీర్చుకోలేరని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ముఖ్యమంత్రి జగనన్నతో అన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా సోమవారం కలసి దుశ్శాలువలతో జగనన్నను సత్కరించారు. ఆ సందర్భం లో నక్కపల్లి డిగ్రీ కళాశాల శంకుస్థాపన కార్యక్రమం మీ చేతుల మీదుగా చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రామకృష్ణ కోరారు. స్పందిం చినాయన తప్పనిసరిగా నక్కపల్లి వస్తానని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో మెరక ప్రాంతాలైన 18 గ్రామాలకు లో- వోల్టేజ్ సమస్య నుంచి ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టి విముక్తి కల్పించాలని ఆ సమస్య తీరిందని ముఖ్యమంత్రికి రామ కృష్ణ వివరించారు. అన్న రామకృష్ణ కష్టపడు మంచి భవిష్యత్తు ఉంటాదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రామకృష్ణను అభినందించినట్లు తెలిసింది.

## బంగారు ఝాన్సీకు రైతునేస్తం పురస్కారం



**భీమునిపట్నం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** సేంద్రియ విధానంలో మిద్దె తోటను నిర్వహిస్తూ పలువురికి మార్గదర్శకంగా నిలిచినందుకు బంగారు ఝాన్సీకు పద్మశ్రీ ఐవీ సుబ్బారావు రైతునేస్తం 2023 పురస్కారం దక్కింది. ముప్పవరపు ఫౌండేషన్, రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కృష్ణాజిల్లా, ఆత్కూరు, గన్నవరం వద్ద ఉన్న స్వర్ణభారత్ ట్రస్ట్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, రైతు నేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు చేతులమీదుగా బంగారు ఝాన్సీ పురస్కారం అందుకున్నారు. బంగారు ఝాన్సీ విశాఖపట్నం మధురవాడలో సుమారు ఎనిమిదేళ్లుగా ఎలాంటి అడ్డంకులు లేకుండా మిద్దె తోటను నిర్వహిస్తున్నారు. రైతు మాదిరిగానే శ్రమిస్తూ ఇంటి పంటకు అవసరమైన సేంద్రియ ద్రావణాలు, కషాయాలను తయారు చేసుకొంటూ రసాయన రహిత ఆహారాన్నివినియోగిస్తున్నారు. ఇంటిపంటలో విత్తన ప్రాముఖ్యతను గుర్తించి విత్తనాలను సేకరిస్తూ, నిల్వ చేస్తూ తాము వినియోగించుకోవడంతో పాటు తోటి ఇంటి పంటదారులకు కూడా అందిస్తున్నారు.

## బాల్యవివాహ రహిత మహిళలు ర్యాలీలు,




పద్మనాభం,అక్టోబర్16,మేజర్ న్యూస్: మండలంలో వివిద గ్రామాలలో సెల్ఫ్ సి.ఈ.ఒ.పిలుపు మేరకు బాల్యవివాహ రహిత భారతదేశమే లక్ష్యమని నినాదంతో డ్వాక్రా మహిళలు ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేసారు. అనంతరం18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు,21సంవత్సరాల నిండిన మగపిల్లలకు వివాహాలు చేస్తామని, గ్రామాలలో చేయిస్తామని మహిళలు ప్రతిజ్ఞ చేసారు. ఎ.పి.ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న పిల్లకు వివాహాలు చేయడంతో వారి చదువు మద్యలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అరెస్ట్



**మునగపాక, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గం మంగళవారం రాజమండ్రిలో రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లి రవీంద్ర ఆధ్వర్యంలో జరగనుంది చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మేడం తో బాబుతో నేను అనే కార్యక్రమం రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వెళ్లకుండా బీసీ నాయకులు ను ముందస్తు అరెస్టు చేస్తున్నారు దీంట్లో భాగంగానే తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావును సోమవారం రాత్రి మునగపాక పోలీసు లు అరెస్టు చేశారు ఈ అరెస్టుపై తెలుగుదేశం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు టిడిపి నాయకులకు సమావేశాలు నిర్వహించుకునే హక్కు లేదా ఆ సమావేశానికి వెళ్లే అవకాశం ఇవ్వరా అంటూ ప్రశ్నిస్తున్నారు.

# అధ్వాన స్థితి లో అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్

## వైసీపీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అసహనం

**అనకాపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంపై వైఎస్సార్ సీపీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అసహనం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ను సోమవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ జిల్లాలోని చుట్టుపక్కల గల గ్రామీణ ప్రాంత వాసులకు ముఖ్యమైన బస్సు కాంప్లెక్స్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ అందుకు భిన్నంగా ఉందన్నారు. ఈ కాంప్లెక్స్ లో కనీస అవసరాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు నిర్వహణ సరిగ్గా జరగడం లేదని అన్నారు. ప్రయాణికులకు అవసరమైన డిజిటల్ బోర్డులు, టీవీలు పనిచేయని విధంగా మూలన పడ్డాయని ధ్వజమెత్తారు. స్లాబ్ లో పెచ్చులు రాలిపోతూ శిథిలావస్థకు చేరుకుందన్నారు. కాంప్లెక్స్ ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగిపోయిన అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అనకాపల్లి మున్సిపాలిటీ జీవీఎంసీలో విలీనమైనప్పటికీ ప్రజలకు, విద్యార్థులకు బస్సు పాస్ విషయంలో విశాఖపట్నం నుంచి అనకాపల్లి వరకు సిటీపాస్ ఇవ్వడం లేదని, ఎందుకని ప్రశ్నించగా అనకాప ల్లి ఇంకా జీవీఎంసీలో విలీనం కాలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అనకాపల్లి ప్రాంతవాసులు జీవీఎంసీకి పన్నుల రూపంలో ఎంతో రాబడి అందిస్తున్నప్పటికీ ఇలా చిన్నచూపు చూడడం అన్యాయమన్నారు. ఇక్కడ ప్రాంతంలో ఉన్న మరో సమస్య హైవే మీద నుంచి రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ దూర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్ప్రెస్ సర్వీసులు అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ కు రాకుండా నేరుగా హైవే మీద నుంచే వెళ్లిపోవడం ప్రజలు నానా కష్టాలు పడవలసి వస్తుందన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో గల దుకాణాలను కూడా పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రధాన సమస్యలన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మళ్ల రమణబాబు, విల్లూరి రాజేష్, కటారి దేవుడు, ఇంటి త్రినాథ్, రేభాక ఇంద్ర కుమార్, వేగి పవన్ కుమార్, కాండ్రేగుల సాంబశివరావు, ఆడారి రవి కుమార్, మారిశెట్టి శ్రీను, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి ముందరకే అత్యున్నత వైద్యసేవలు

### వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు



**అనకాపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటి వద్ద కు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు, జీవీఎంసీ జే సి ఎస్ కన్వీనర్ మందపాటి జానకిరామరాజు కోరారు. అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ 83 వ వార్డు పరిధి కోట్ని వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని 83 వార్డ్ కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్, 84 వ వార్డు ఇన్చార్జి కోరుకొండ రాఘవలతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ , పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి ప్రతీ గడపకు, ప్రతీ వ్యక్తి కి వైద్యం, వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందజేయడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ శిబిరంలో నిపుణులైన పలువురు వైద్యులు పాల్గొని అవసరమైన అన్ని పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు, చికిత్సలు తీసుకోవాలని ఆయన కోరారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు కూడా పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు తీసుకోవాలన్నారు. పీహెచ్సీ ఇన్చార్జి ఆరోగ్యాధికారి, డాక్టర్ కె ఆదిలక్ష్మి, జీవీఎంసీ ఆరోగ్య అధికారిణి వై.రజని, అందే నాగేశ్వరరావు, వీరబాబు, జీవీఎంసీ, వైద్యారోగ్య శాఖ, సచివాలయాల వైద్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన శతకంపట్టు కనకదుర్గ అమ్మవారు



**అనకాపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గవరపాలెం శతకంపట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు భాగంగా సోమవారం బాలాత్రిపుర సుందరి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు భోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమ పూజలు, హోమాలు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రతిరోజు అలంకరణ ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతాయి. అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి అన్ని రోజులు భవాని మాల ధారణ భక్తులకు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఆలయం వ్యవస్థాపకులు పి.వి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పొలిమేర శ్రీను, బుద్ధ సంతోష్, ఆళ్ల మధు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రులు ఉత్సవాలు




**అనకాపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి బాలాలయంలో సోమవారం రుద్రాభిషేకం, హోమం, దీపాలంకరణ సేవా కార్యక్రమాలు తో పాటు కుంకుమార్చన చేశారు. దసరా నవరాత్రులు ఉచిత అన్నదాన విరాళాలు దాతలు పిల్లాసూర్య జనార్ధన్ రావు, విజయలక్ష్మి దంపతులు, కర్రి అప్పారావు లలిత శివ జ్యోతి దంపతులు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, కొండూరు రవీంద్రనాధ్, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, యనమండ్ర శ్రీనివాసు, అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి



**అనకాపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా పర్యటనకు సిఎం జగన్మోహన్రెడ్డి సోమవారం వచ్చిన సందర్భంగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. విశాఖపట్నం లో ఇన్ఫోసిస్ కంపెనీ, పరవాడ, అచ్చుతాపురం లలో ప్రారంభోత్సవ కార్యక్రమాలకి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని విశాఖపట్నం విమానాశ్రయం లో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చముతో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి సాదార స్వాగతం పలికారు.

## చేతగాక రాజధాని వాయిదాల పర్వం

### మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు



**రావికమతం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** రాజధాని నిర్మాణం చేయలేని అసమర్థత కప్పిపుచ్చుకునేందుకే మూడు రాజధానుల అంశం తెరపైకి తెచ్చారని చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ దసరాకు విశాఖ నుంచి పరిపాలన సాగిస్తానని ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి మాట మార్చి డిసెంబర్ కు వస్తానని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. గత మూడు ఏళ్లుగా విశాఖ నుంచి పరిపాలిస్తానని మభ్యపెడుతూ వాయిదాలు వేయడం వెనక ఏ ప్రాంతంలోనూ కూడా రాజధాని నిర్మాణం చేయలేకపోవ డమేనన్నారు వచ్చే ఏడాది జనవరి లో ఎన్నికల కోడ్ వస్తుం దని అప్పటివ రకు విశాఖ నుండి పాలన సాగిస్తానని వాయిదాలు వేసుకుం టూ పోతార నీ జోస్యం చెప్పారు కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత చేతులు ఎత్తేస్తారన్నా రు ఇది జగన్మోహన్ రెడ్డి ఆడుతున్న డ్రామా అన్నారు రాజధా ని అమరా వతి లోనే ఉంటుంది వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుంది అక్కడ నుంచే పాలన ఉంటుంది అమరావతి అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా మా వ్యక్తం చేశారు.

## సీఎం జగన్‌ను కలిసిన వైసిపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



**అనకాపల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సోమవారం వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరవాడలోని జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో అరబిందో యాజమాన్యం నిర్మించిన ఈ.యు. జి.ఐ.ఏ పరిశ్రమను ప్రారంభించారు. లారస్ ల్యాబ్ యాజమాన్యం తలపెట్టిన కొత్త పరిశ్రమ నిర్మాణానికి సిఎం జగన్మోహన్రెడ్డి భూమి పూజ చేశారు.



**విజయనగరం బ్యూరో, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో నిస్వార్థంగా ప్రజలకు సేవలందించారని, ఎవరికీ హాని తలపెట్టలేదని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం గరివిడి మండలం ??వెదుళ్లవలసలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. అవినీతి అంటూ ఎరగని నేత మీద అక్రమంగా తప్పుడు కేసులు బనాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఆలోచన ఎప్పుడూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసమే అని తెలిపారు. జైల్లో చంద్రబాబు బాధపడుతున్నా.. హేళన చేస్తున్నారని చెప్పారు. తక్షణమే ఆయనకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, మన్నెపూరి సూర్యనారాయణ, నెమ్మాది టార్జన్ మోహన్ గౌరి నాయుడు, రెడ్డి గోవింద, ముల్లు రమణ, యజ్జిపరపు సత్యం, పాండ్రంకి కామేశ్వరరావు, లక్ష్మణరావు,శివ, రమేష్, విశ్వనాథం,రామారావు సాగి రంగరాజు, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై సమాజంలో చైతన్యంతోనే మార్పు సాధ్యం

**బాల్య వివాహాల నిరోధంపై ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



**విజయనగరం బ్యూరో, అక్టోబరు 16, మేజర్‌న్యూస్:** చిన్నవయసులోనే జరిగే వివాహాల వల్ల సామాజికంగా, ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కలిగే నష్టాలపై సమాజంలో చైతన్యం తీసుకువచ్చి ప్రజల్లో ఆలోచించేలా చేసినపుడే వీటిని నిరోధించడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్న జిల్లాల్లో మన జిల్లా కూడా వుందని, వీటిని నిరోధించేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు కూడా అవసరమని పేర్కొన్నారు. కైలాష్ సత్యర్థి ఫౌండేషన్ చేపట్టిన బాల్యవివాహల రహిత ఆంధ్రప్రదేశ్ ఉద్యమంలో భాగంగా బాల్యవివాహాలపై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహల నిరోధంపై ఈ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు. రానున్న రోజుల్లో జిల్లాలో యీ సంస్థ చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వ యంత్రాంగం తోడ్పాటు అందిస్తుందన్నారు. సందర్భంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించబోమని, తమ కుటుంబంలోని బాలికల పట్ల ఎటువంటి వివక్ష చూపించమని, బాలికలను విద్య మానిపించకుండా చదివిస్తామని, బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా కృషిచేస్తామని పేర్కొంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. 2030 నాటికి రాష్ట్రంలో బాల్యవివాహాలు లేకుండా చేయడమే కైలాష్ సత్యర్థి ఫౌండేషన్ లక్ష్యమని సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ఝాన్సీరాణి చెప్పారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి. శాంతకుమారి, బెజ్జిపురం యూత్ క్లబ్ ప్రతినిధులు జి.అప్పల నాయుడు, ఆర్.శ్రీనివాసరావు, బి.ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రులకు పందిరి రాట

**- తూర్పు వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమా వెంకటరావు**



**ఆరిలోవ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 10వ వార్డు ఇందిరాగాంధీ నగర్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి మహోత్స వాల సందర్భంగా పందిరి రాట వేశారు. యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం ఆ యన చేతుల మీదుగా రాట వేశారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయ కులు వైద నారాయణరావు, వరదరాజు, కనకల కృష్ణ, కంటు బోతు తులసి, రాధాకృష్ణ శివరామకృష్ణ , శ్రీను, ఇంద్రానగర్ యువత పాల్గొన్నారు.

# గాయత్రీ దేవిగా విజయ దుర్గ దేవి అమ్మవారు



**ఆరిలోవ, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** జీవీఎం సీ 9 వ వార్డు హనుమం తువాక, విజయ దుర్గా కాలనీలో వెలసిన విజ య దుర్గ అమ్మవారి ఆల యంలో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగం గా రెండవ అవతారం గా యత్రీదేవి గా అమ్మవారిని అలంకరించారు.

## నేడే నాగవంశీయల కులదేవత

# శ్రీ మరిడి మాంబ వారాలు



**భీమునిపట్నం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** భీమిలి కాళ్ళ వీధి, నల్లివీధి, అప్పికొండ వీధి, కొంకి వీధి, గాడు వీధి, కృష్ణా కాలనీ నాగవంశీయల కులదేవత శ్రీ మరిడిమాంబ వారాలు నేడు జరగనున్నట్లు ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం ఉదయం 10 గంటల నుండి అమ్మవారికి పసుపు కుంకుములు సమర్పించుకోవచ్చుని తెలిపారు. ఆరు వీధుల నాగవంశీయులు, భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుములు సమర్పించి తీర్థప్రసాదాలు సేకరించాలని స్వీకరించాలని కోరారు.

## తన ప్రియతమ నేత ముఖ్యమంత్రి వర్యులుకి సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి అవంతి



**భీమునిపట్నం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా లో పరిధి లో గల ఐటి సెజ్ నందు నూతనంగా నిర్మించబోయే ఇన్ఫో సిస్ ఐటీ సంస్థ తో పాటుగా పర వాడ ఫార్మాసిటీ లో యూ.జియు ఫార్మా సంస్థ మరియు అచ్యుతా పురం సెజ్ లో లారస్ ల్యాబ్ యూనిట్ పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

# త్యాగమూర్తుల స్మరణకు నా దేశం- నా భూమి వేదిక




**అరకులోయ, అక్టోబర్ 16, మేజర్ న్యూస్:** దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులను స్మరించుకునేందుకు నా దేశం నా భూమి కార్యక్రమం ఓ గొప్ప వేదికని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన నా దేశం నా భూమి కార్యక్రమంలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెట్టెలి. దాసు బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటుండడం గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం. అనితకుమారి మాట్లాడుతూ నా దేశం నా భూమి కార్యక్రమం విశిష్టతను తెలియజేశారు. విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈ గొప్ప కార్యక్రమం జరిగింది.అంతకుముందు మండలంలోని అన్ని గిరిజన గ్రామాల నుంచి సేకరించిన మట్టిని ఒక కలశంలో కలిపి ఢిల్లీకు చేరవేసే కార్యక్రమానికి సర్పంచ్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాల, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్. రామకృష్ణ, విశాఖ నెహ్రూ యువ కేంద్రం అధికారి జి. మహేశ్వర రావు, ఎన్ వై కే ప్రతినిధులు ఆర్. లీలా ప్రసాద్, జి. గణేష్, కళాశాలల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కె. పుష్పరాజ్, పట్టాసి. చలపతిరావు, ఐక్య ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. కొండబాబు, అధ్యాపకులు సుందరీరాణి, గణేష్, కృష్ణమోహన్, గురువయ్య, రాజు, కామేశ్వరరావు, అప్పారావు, లచ్చన్న, సంధ్య, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి (శివ పూజ)

# అమ్మవారిగా భక్తులకు దర్శనం





**విశాఖపట్నం, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** దసరా మహోత్సవ సందర్భంగా శ్రీ మహాలక్ష్మీ దుర్గ అమ్మవారు మీనాక్షి( శివ పూజ) అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. సీతమ్మ దారిలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవరోజు అమ్మవారు ని, శ్రీ వెంకటేశ్వర స్వామి కూర్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేగుజాము నుండి ఆలయ అర్చకులు స్వామివారికి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి హెూమం చేశారు. నారాయణ సేవలో భాగంగా సుమారు వెయ్యి మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరువీధి మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అమ్మవారు స్వామివారిని ప్రత్యేక అలంకరణలోని దర్శనం చేసుకొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

# జగన్‌ను కలిసిన డాక్టర్ శిరీషారాణి



**గరుగుబిల్లి, అక్టోబర్ 16, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర మెడికల్ కాలేజ్ 100 సంవత్సరాల సెలబ్రేషన్స్ కోసం సోమవారం విశాఖపట్నం వచ్చిన సందర్భంగా డాక్టర్ శిరీషారాణి మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛమును అందజేశారు. విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడుసతీమణి డాక్టర్ శిరీషారాణి.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజ్ వంద సంవత్సరాల సెలబ్రేషన్ కోసం వచ్చిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని డాక్టర్ శిరీషారాణి తెలిపారు.

# యస్ ఇండియా సంస్థలు బెస్ట్ ఇండియా సంస్థలు..!

## ఎంపి బెల్లాన చంద్ర శేఖర్ కితాబు

మెరకముడిదాం,అక్టోబరు16(మేజర్న్యూస్) మెరకముడిదాం మండలం పెదమంత్రి పేటలో యస్ ఇండియా సౌజన్యంతో 36 సంవత్సరములు కిందట నెలకొల్పిన విద్యాసంస్థలు బెస్ట్ ఇండియా విద్యా సంస్థలు గా పలువురు మన్ననలను పొందుతూ, కొన్ని వేలమంది విద్యార్థులను ప్రయోజకులుగా తయారు చేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో కృషి చేసిందని విజయనగరం పార్లమెంట్ సభ్యులు




బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) కొనియాడారు. యస్ ఇండియా సౌజన్యంతో డాక్టర్ హర డిగ్రీ కళాశాల, యం.ఎన్. ఆర్ జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీ బెల్లాన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లాన పెదమంత్రి పేట, కొత్త వీధి, బైరిపురం తదితర గ్రామాలలో కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు డిజిటల్ కంప్యూటర్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ స్కిల్ డెవలెప్మెంట్ డిజిటల్ కంప్యూటర్ సెంటర్ భావితరాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యస్ సంస్థ గత 36 సంవత్సరముల క్రిందట నెలకొల్పిన విద్యాసంస్థలు నేటికీ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు మన్ననలను పొందుతూనే ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా యస్ సంస్థ సృష్టికర్తలైన డాక్టర్ మౌనిక నాయుడు, డాక్టర్ హర శ్రీరాములు కృషి వారి సేవలు మరుగు లేనివని ఆయన కొనియాడారు. వీరి సౌజన్యంతో మంత్రి రాము మాస్టారు కళాశాలకు మంచి పేరు తెచ్చుటకు తన వంతు కృషి చేస్తుండడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈసందర్భంగా 36 సంవత్సంములుగా ఎస్ ఇండియాలో అధ్యాపక వృత్తి ని చేపడుతూ తాను ఎంచుకున్న తెలుగు అధ్యాపక వృత్తిలో రాణిస్తూ ఆ భాషను విద్యార్థులకు అందిస్తూ నూటికి 99% మార్కులను విద్యార్థులు సాధించు



టకు కృషిచేసిన సారాపెంట విశ్వేశ్వం రావు మాస్టారు ను షష్టిపూర్తి సందర్భంగా పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, డాక్టర్ శ్రీరాములు, కరస్పాండెంట్ మంత్రి రాము, కృష్ణారావు మాస్టారు, బంగారునాయుడు మాస్టారు, ముఖ్యంగా కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించటకు విశేష కృషి చేస్తున్న అధ్యాపక బృందం, పూర్వపు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెరకముడిదాం మండల పూర్వపు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మండల పరిషత్ అధ్యక్షులు తాడ్డి వేణుగోపాలరావు, రైల్వే బోర్డు మెంబర్ తాడేల.ఉమా మహేశ్వర రావు,బైరిపురం సర్పంచ్ పప్పల.విజయ కుమారి, పప్పుల. గ్రానేశ్వర రావు, ఉపసర్పంచ్ పప్పల కృష్ణమూర్తి, గర్భాం సర్పంచ్ గాబ్రియల్, సింగారపు.రామకృష్ణ మాస్టారు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు ఆరోగ్య సేవలు విస్తరించాలి

## -వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి

నెల్లిమర్ల,అక్టోబర్ 16 (మేజర్న్యూస్)గ్రామీణ ప్రాంతాలకు కూడా ఆరోగ్య సేవలు విస్తరించేలా విద్యార్థులు కృషి చేయాలని వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి పిలుపునిచ్చారు. ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మోర్టన్ గౌరవార్థం అక్టోబర్ 16న అనస్థీషియా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది "అనస్థీషియా మరియు క్యాన్సర్ కేర్" అనే థీమ్ తో అన్ని చోట్ల కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ ఆర్ ఐ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ నేడు ఆసుపత్రులలో సాంకేతిక నిపుణుల కొరత ఉందన్నారు. ఈ కోర్సు నేర్చుకుంటున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ క్లినికల్ ప్రాక్టీస్ తప్పనిసరిగా నేర్చుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.అనంతరం గోడ పత్రిక ప్రదర్శన తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్. ఎన్. ఆచార్యులు, డీన్ ప్రొఫెసర్ పి.ఎస్.వి రమణారావు, చైతన్య, ముఖేష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు తెగుళ్ళ పై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి

## వ్యవసాయ శాఖ ఏడి శ్యాం సుందర్

బొబ్బిలి: అక్టోబర్ 16(మేజర్ న్యూస్):ప్రతి ఒక్క రైతు పంటలో వస్తున్న తెగుళ్ళ పై అవగాహన కలిగించేందుకు కృషి చేస్తామని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మజ్జి శ్యామసుందర్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని అలజంగి దారి వెలగవలస గ్రామంలో సోమవారం డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో ఎనిమదవ వారం నిర్వహించడం జరిగినది.ఈకార్యక్రమంలో ప్రధానంగా ఈసా( పంటల పరిశీలన మరియు విశ్లేషణ విధానాన్ని రైతులతో చేయించడం జరిగినది .అనగా గ్రూపులుగా పొలంలోకి దిగి కనీసం ఐదు దుబ్బులను పరిశీలించి వాటి మీద ఉన్నటువంటి మిత్ర పురుగులు గాని శత్రు పురుగులు అదేవిధంగా వాతావరణం నీటి వంటి మీద వాతన పరిస్థితులని గమనించి వాటిని ఒక చార్ట్ పై రాసుకొని ఎటువంటి చర్యలు చేపట్టాలనేటువంటి సొంత



నిర్ణయం తీసుకునే విధంగా రైతులు తయారు చేయడం యొక్క ముఖ్య ఉద్దేశం. అదేవిధంగా ప్రస్తుతం ఉన్నటువంటి తెగుళ్ల మీరు అవగాహన కల్పించి ఎటువంటి చర్యలు చేపట్టాలని కూడా సూచించడం జరిగినది. అదేవిధంగా ఈ పొలంబడి కార్యక్రమంలో ఇండి గ్యాప్ స్కోప్ సర్టిఫికేషన్ అనగా సేంద్రీయ వ్యవసాయ సర్టిఫికేషన్ రైతులకు ఇవ్వాలని ఉద్దేశంతో ఎటువంటి రిజిస్టర్లు మెయింటైన్ చేయాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వాటి ఆధారంగా సేంద్రియ వ్యవసాయ సర్టిఫికెట్ రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అలజంగి పొలంబడి రైతులు రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సహాయకులు పెంట లత , వేణు పాల్గొనడం జరిగినది.

# ఉద్ధవోలులో జగనన్న ఆరోగ్య సురక్ష

తెర్లాం,అక్టోబరు16(మేజర్న్యూస్)మండల పరిధిలోనే ఉద్దవోలులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు సోమవారం విజయ వంతంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ప్రతినిధి కోటిపల్లి విజయ ప్రసాద్ అధ్యక్షతన ఆరోగ్య సురక్ష క్యాంపు కు అన్ని ఏర్పాట్లు చేయడంతో వైద్యాధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా మిమ్మ్ స్ ఆసుపత్రి నుంచి స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రభావతి స్థానిక వైద్యాధికారులు డాక్టర్ కె మాధవి డాక్టర్ వెంకటేష్ డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు లు వైద్య పరీక్షలు నిర్వహించారు. తాసిల్దార్ రత్నకుమార్ ఆధ్వర్యంలో యువ పి ఆర్ డి ఆర్ నీలిమ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు విజయవంత కావడానికి రోగులు వైద్య సిబ్బంది వాలంటీర్లు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం వలన సహాయం చేయడం వలన విజయవంతంగా జరిగిందని సర్పంచ్ ప్రతినిధి విజయ్ ప్రసాద్ సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సుమారు 600 మందికి వైద్య పరీక్షలు దీర్ఘకాలిక వ్యాధులు తనిఖీలు వారికి అవసరమైన చికిత్సలు కసం ప్రతిపాదనలో వైద్యాధికారులు తీసుకోవడంతో రోగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం విశేషం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా తమకు రోగాలు నయంతో పాటు ఉత్సాహం కలుగుతుందని ధైర్యంతో జీవితం సాగించవచ్చిన నే ఒక నమ్మకం ఏర్పడిందని రోగులు తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం మరో విశేషం. అదేవిధంగా బాడం గి సిడిపిఓ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు సుందరాడ సెక్టార్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి అధ్యక్షతన అంగన్వాడి స్టాల్ ఏర్పాటు చేసి వైఎస్ఆర్ పోషక పదార్థాలను అవగాహన కల్పించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తెర్లాం పెరుమాలి వైద్య సిబ్బంది ఏ ఎన్.ఎం.లు బడే చందన అప్పలకొండ సచివాలయం ఉద్యోగులు ఆశా వర్కర్లు అంగన్వాడీలు వాలంటీర్లు పాల్గొన్నారు.



# వరి రైతులు అష్ట కష్టాలు

లావేరు,అక్టోబర్16(మేజర్న్యూస్)మండలంలో వరిచేను సాగు చేస్తున్న రైతులకు పురుగు పోటు రావడంతో నాన్న ఆస్తులు పడుతున్నారు ఎన్ని మందులు కొట్టిన పురుగు తగ్గడం లేదు దీంతో పంట చేతికి వచ్చినప్పుడు వరి పంట దెబ్బ తినడంతో రైతులు లబోదిబోమంటున్నారు వాతావరణం అనుకూలంగా లేనందున వర్షాలు పడక ఎండలు ఎక్కువ కావడంతో దోమపోటు పురుగు పోటు ఎక్కువగా వరి పంటకి రావడంతో రైతులు నష్టపోతున్నామని ఆవేద వ్యక్తం చేస్తున్నారు మండలంలో సుమారుగా 9 హెక్టార్లు చావు చేసిన వరి పంట నష్టపోవడం జరిగింది దీనికి ప్రభుత్వం సంబంధిత వ్యవసాయ డిపార్ట్మెంట్తో పోయిన పంటలు పరిశీలించి రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపిపి లక్ష్మీ



బొబ్బిలి,అక్టోబర్16(మేజర్న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష యోజన పథకం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి శంబంగి లక్ష్మి తెలిపారు.ఈ మేరకు సోమవారంబొబ్బిలి మండలము లో దిబ్బ గుడ్డి వలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను ఎంపిపి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సురక్ష కార్యక్రమం లో అన్ని రకాల పరీక్షలు ఉంచితంగా చేస్తారని వాటిని రోగులు వినియోగించుకోవాలని కోరారు. అలాగే జెడ్పీటీసి సంకిలి శాంతి కుమారి మాట్లాడుతూరోగులకు అవసరమైన మందులు తో పాటు ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ రవికుమార్, ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు,వైఎస్సార్ సీపీ నాయకులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వెంకట నాయుడు సచివాలయం సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి రూపంలో శ్రీ మహాలక్ష్మి

పూసపాటిరేగ:మండలంలోని శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోనాడ నది సాగరం తీరాన వెలసిన మహాలక్ష్మి దేవికి శరన్నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు అయిన సోమవారం గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు.ఆలయ ప్రధానఅర్చకులు వాడ్రేవు నాగరాజ్ శర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి దేవి ఖడ్గమాలతో పాటు లలితా సహస్రనామాలతో కూడిన కుంకుమ పూజలను నిర్వహించారు. పుముల ద్వాదశ దేవాలయంలో వెలసియున్న కాళికాదేవి అమ్మవారికి కామేశ్వరి శర్మ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. లోక



కళ్యాణార్థం అమ్మవారికి ప్రత్యేక హోమాన్ని నిర్వ హించారు. పూసపాటి రేగ లో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలతో పాటు లలితా సహస్రనామాలను నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# శ్రీతుంబాలమ్మ నూతన ప్రతిష్ట మహోత్సవం



పాలకొండ,(మేజర్న్యూస్) మండలం పి.ఆర్ రాజుపేట (రుద్రిపేట) గ్రామంలో శ్రీతుంబాలమ్మ తల్లి గ్రామ దేవత నూతన ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో శాసనసభ్యురాలు కళావతి, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు. ఈ ప్రతిష్టా కార్యక్రమంలో నేరడబిల్లి లావణ్య ప్రసాదరావు , ఖండాపు ప్రసాదరావు , పాలవలస తేజేశ్వరరావు , ఖండాపు ప్రకాశరావు , గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

రాంబద్రపురర,(మేజర్ న్యూస్)ఆరి తోట జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందినట్లు ఆరి తోటి విఆర్ఓ పోలీసులు ఫిర్యాదు చేశారు ఆమె వయసు 40 సంవత్సరాలు ఆరుగు తోట బూస వలస మధ్య మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నట్లు ఎంక్వయిరీలు తేలింది ఎస్సై బి సురేందర్ నాయుడు సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఆమె ఎక్కడి నుంచి వచ్చిందని అడిగి తెలుసుకున్నారు ఆమె బిక్షం ఎత్తుకొని జీవిస్తుందని ఎంక్వైరీలు తేలింది పోస్టు పోస్టుమార్టం నిమిత్తం బాడీకి ప్రభుత్వాసులు తరలించారు కేసు నమోస్తుతే దర్యాప్ చేస్తున్నట్లు ఎస్ఐ విలేకరులు తెలియజేశారు.